News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :110 | ఖమ్మం | శుక్రవారం, జూన్ 7, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

కోడ్ ముగిసింది..

ప్రభుత్వ పాలనకు తొలగిన అడ్డంకి

- త్వరలోనే భారీ ఎత్తున అధికారుల బదిలీలు
- పాలనలో కాంగ్రెస్ ముద్రకు రేవంత్ కసరత్తు
- సీఎం చెబితే కానీ ఫైళ్లు కదలని పరిస్థితి
- ముఖ్యమంత్రి కార్యాలయంలోనూ మార్పులు
- ప్రజా సంబంధాల విభాగంలోనూ ప్రక్షాళన
- వేగంగా సంక్షేమ పథకాల అమలుకు చర్యలు
- ఆర్థిక శాఖ బాధ్యతలు వికాస్‌రాజ్‌కు?
- చంద్రబాబుకు రేవంత్ ఫోన్.. అభినందనలు

సీకే న్యూస్ హైదరాబాద్ :రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసింది. ఎన్నికల క్రతువు పూర్తయి పాలనకు వేళయింది. గతేడాది అసెంబ్లీ ఎన్నికల నుంచి ఇప్పటి వరకు దాదాపు ఏడు నెలల్లో మూడు నెలల పాటు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లో ఉండటంతో పెద్దగా ప్రభుత్వ కార్యకలాపాలు సాగలేదు. సంక్షేమ పథకాలూ ఆశించిన స్థాయిలో అమలు కాలేదు. గురువారంతో కోడ్ ముగియడంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాలనపై దృష్టి సారించారు. ముందు క్షేత్రస్థాయి ఉద్యోగులు మొదలు ఐఏఎస్‌ల వరకు పెద్ద ఎత్తున బదిలీలు చేయనున్నారు. బదిలీల అనంతరం అధికారులందరికీ ప్రభుత్వ ప్రాధాన్యతలు, పథకాల అమలుకు తీసుకోబోయే చర్యలపైన్నే దిశా నిర్దేశం చేస్తారు. ఉమ్మడి రాష్ట్ర ఆస్తుల పంపకం వివాదాలపైనా అధికారులతో చర్చించనున్నారు. మొత్తం మీద రాష్ట్రంలో కాంగ్రెస్ మార్క్ పాలన కోసం రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

అధికారుల బదిలీలు

డిసెంబరులో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం చేపట్టింది. మార్చిలో లోక్‌సభ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. దాంతో శాసనసభ ఎన్నికల హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయడానికి అవకాశం లేకపోయింది. ఇదే విషయాన్ని సీఎం రేవంత్, మంత్రులు ఎన్నికల ప్రచారంలో చెప్పారు. గురువారంతో ఎన్నికల కోడ్ ముగియడంతో సీఎం బదిలీలపై దృష్టి సారించారు. ఆర్నెల్ల క్రితం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పెద్దగా అధికారులు బదిలీలు చేయలేదు. ఈసారి భారీగానే బదిలీలు ఉంటాయని భావిస్తున్నారు. సీఎంవోలోనూ మార్పులు ఉండవచ్చని సమాచారం. వివిధ ప్రాంతాలు, పలు విభాగాల్లో ఒక్కొక్కరినీ తీసుకొచ్చి సీఎంవోలో ఓఎస్డీలు, సెక్రటరీలుగా నియమించి, పలు శాఖల బాధ్యతలను అప్పగించారు. సీఎం ఆశించినస్థాయిలో వారి పనితీరు లేదని, ముఖ్యమంత్రి చెబితే తప్ప ఫైలు కదలని పరిస్థితి ఉందనే ప్రచారం సచివాలయ వర్గాల్లో విస్తృతంగా సాగుతోంది.ముఖ్యమంత్రి ప్రజా సంబంధాలను పర్యవేక్షించే విభాగంలోనూ కీలక మార్పులు ఉండే అవకాశం ఉన్నదని సమాచారం. కేంద్రంలో ఏర్పడబోయే కొత్త ప్రభుత్వం జూన్ చివరివారంలో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అందులో రాష్ట్రానికి వచ్చే గ్రాంట్లు, నిధులు పరిశీలించిన తర్వాత జూలై రెండు లేదా మూడో వారంలో అసెంబ్లీ సమావేశాలను నిర్వహించి పూర్తి స్థాయి రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశ పెట్టాలనే యోచనలో రేవంత్ ఉన్నట్లు సమాచారం. మరోవైపు "ప్రజాపాలన"లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి.. అర్హులైన వారికి పథకాలు అందించాలని భావిస్తున్నారు. ధరణి పోర్టల్‌లో తలెత్తిన సమస్యలనూ త్వరితగతిన పరిష్కరించాలని సీఎం భావిస్తున్నారు. మూసీ నది సుందరీకరణ, రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్టులను త్వరితగతిన పట్టాలెక్కించేలా అధికారులకు సీఎం సూచ నలిస్తున్నారు. సంక్షేమ పథకాల అమలు, పలు ప్రాజెక్టుల నిర్మాణాలకు అవసరమైన బడ్జెట్ పైనా ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. ఆగష్టు 15 లోగా రూ.2 లక్షల మేర రుణ మాఫీ చేస్తామని హామీనిచ్చిన నేపథ్యంలో నిధుల సమీకరణపై దృష్టి సారించారు.

ఉమ్మడి ఆస్తులు, భూములపై నిర్ణయం

పదేళ్లుగా ఉమ్మడి రాజధానిగా ఉన్న హైదరాబాద్ జూన్ 2 నుంచి కేవలం తెలంగాణ రాజధానిగా మారిపోయింది. ఉమ్మడి ఆస్తుల విభజన మాత్రం పూర్తి కాలేదు. విభజన చట్టం షెడ్యూల్ 9, 10లో చేర్చిన ఆస్తులు, భూముల పంపకాలపై ఇరు రాష్ట్రాలు నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. హౌసింగ్ బోర్డు, డెక్కన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ల్యాండ్ హోల్డింగ్ లిమిటెడ్ పరిధిలోని విలువైన భూములు షెడ్యూల్ 9, 10లో ఉన్నాయి. వీటిపైనా ఒక నిర్ణయం తీసుకుంటే ప్రభుత్వానికి నిధులపరంగా వెసులుబాటు వస్తుంది.

వికాసరాజ్‌కు ఆర్థిక శాఖ?

కేంద్ర ఎన్నికల సంఘం ఆధీనంలోని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి(సీఈఓ)

వివరాలు 2లో..

బీఆర్ఎస్ కథ ముగిసింది..

- కాంగ్రెసపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లింది
- రాష్ట్రానికి అండగా ఉన్నందుకే బీజేపీకి పట్టం
- ఆంధ్రప్రదేశ్ తీర్పు హర్షణీయం: కిషన్ రెడ్డి

సీకే న్యూస్ హైదరాబాద్ : బీఆర్ఎస్ కథ ముగిసిందని, కాంగ్రెసపై ప్రజలకు నమ్మకం సన్నగిల్లిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ కిషన్ రెడ్డి తెలిపారు. అందుకే ప్రజలు ప్రత్యామ్నాయంగా లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టారని అన్నారు. గురువారం ఢిల్లీలో కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఎన్నో అరాచకాలకు పాల్పడిందని, ఫలితంగా ప్రజలు గుణపాఠం చెప్పారని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ 14 చోట్ల మూడో స్థానానికి పరిమితమైందని, ఎనిమిది చోట్ల డిపాజిట్లు కోల్పోయిందని తెలిపారు. బీఆర్ఎస్ అధినేత, పదేళ్లు సీఎంగా పనిచేసిన కేసీఆర్ సొంత జిల్లా మెదక్‌లోనూ బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు గెలిచారని చెప్పారు. గజ్వేల్, సిద్దిపేట, మెదక్‌లో బీఆర్ఎస్ రూ.వందల కోట్లు పంచిపెట్టినా ప్రజలు బీజేపీ వైపే ఉన్నారని అన్నారు. పదేళ్లలో రూ.పది లక్షల కోట్లతో తెలంగాణలో

వివరాలు 2లో..

పల్లెల్లో రోడ్ల అభివృద్ధిపై దృష్టి పెట్టండి..

అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు

సీకే న్యూస్ హైదరాబాద్ : గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పంచాయతీల్లో అభివృద్ధి పనుల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని

వివరాలు 2లో..

మృత్యు పిడుగులు.. రాష్ట్రంలో 8 మంది దుర్మరణం

సీకే న్యూస్ హైదరాబాద్ : వర్షానికి తడవకుండా ఉండేందుకు చెట్టుకిందకు వెళితే ఒకరు.. తడుస్తూనే పొలంలోనే విత్తనాలు విత్తుతూ మరొకరు.. పశువులను కాస్తూ మరొకరు ఇలా పిడుగుపాట్లకు రాష్ట్రవ్యాప్తంగా 8 మంది చనిపోయారు. గురువారం హైదరాబాద్ సహా రాష్ట్ర వ్యాప్తంగా ఉరుములు, మెరుపులతో

వివరాలు 2లో..

167 కోట్ల స్కాం..

చదలవాడ ఇన్‌ఫ్రా టెక్ పై ఈడీ సోదాలు

- చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ కంపెనీల్లో ఈడీ సోదాలు
- హైదరాబాద్‌తో పాటు ఒంగోలులో తనిఖీలు
- ఎస్‌బీఐ నుంచి రూ. 167 కోట్ల రుణాలు తీసుకుని మోసం
- సీబీఐ కేసు ఆధారంగా విచారిస్తున్న ఈడీ అధికారులు
- బ్యాంకు నుంచి తీసుకున్న డబ్బును దారి మళ్లించినట్లు గుర్తింపు

సీకే న్యూస్ హైదరాబాద్ : చదలవాడ ఇన్ ఫ్రాటెక్ లిమిటెడ్ లో సోదాలు నిర్వహించారు ఈడీ అధికారులు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా నుంచి 167 కోట్ల రూపాయల రుణాలు తీసుకొని ఎగ్గొట్టరన్న ఆరోపణలపై సోదాలు చేశారు. గతంలో సీబీఐ నమోదు చేసిన కేసు ఆధారంగా విచారణ చేస్తున్నారు ఈడీ అధికారులు. హైదరాబాద్ తో పాటు ఒంగోలులోనూ సోదాలు చేశారు. చదలవాడ ఇన్ ఫ్రాటెక్ లిమిటెడ్ డైరెక్టర్ చదలవాడ రవీంద్రబాబుతో పాటు మరికొంత మందిపై CBI,ACB కేసు

వివరాలు 2లో..

హ్యాట్సాఫ్ కల్యాణ్ బాబు

- ఎన్నికల్లో గెలిచాక తొలిసారి చిరంజీవి ఇంటికి పవన్
- కుటుంబ సభ్యులందరి నుంచి అపూర్వ రీతిలో స్వాగతం
- భారీ పూలమాల మెడలో వేసి ముద్దాడిన మెగాస్టార్
- తల్లి, అన్నా, వదినలకు జన సేనాని పాదాభివందనం

సీకే న్యూస్ హైదరాబాద్ : అచ్చమైన ఆప్యాయత పూల వర్షమై కురుస్తుండగా.. స్వచ్ఛమైన ప్రేమానురాగాలు నిండిన గుండెల నడుమ.. గౌరవాభిమానాలు పాదాభివందనాలుగా మారిపోయాయి..! హర్షాతిరేకంతో ఆలింగనాలు వెల్లువెత్తగా.. భావోద్వేగాలతో కళ్లు

వివరాలు 2లో..

టీడీపీ దాడులతో భయానక వాతావరణం నెలకొంది..

గవర్నర్ వెంటనే జోక్యం చేసుకోవాలి

- వైసీపీ కార్యకర్తలకు రక్షణ లేకుండా పోయిందన్న జగన్
- అధికార పార్టీ ఒత్తిళ్లకు పోలీసు వ్యవస్థ నిస్తేజంగా మారిందని వ్యాఖ్య
- ఐదేళ్లుగా పటిష్ఠంగా ఉన్న శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయని ఆవేదన

వివరాలు 2లో..

స్టాక్‌మార్కెట్ల స్కాంకు మోదీ, అమిత్ షా పాల్పడ్డారు

- బీజేపీపై రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు
- అతిపెద్ద స్టాక్ మార్కెట్ కుంభకోణం జరిగిందన్న కాంగ్రెస్ అగ్రనేత
- స్టాక్ మార్కెట్స్‌లో పెట్టుబడులు పెట్టాలని మోదీ, అమిత్ షా ఎందుకు అన్నారని ప్రశ్నించిన రాహుల్
- ఎగ్జిట్ పోల్స్, బీజేపీకి సంబంధం ఏంటని నిలదీసిన రాహుల్ గాంధీ

వివరాలు 2లో..

టీచర్ల అక్రమ బదిలీలకు బ్రేక్

- గత ఆదేశాలు నిలుపుదల చేస్తూ ఉత్తర్వులు
- ఎన్నికల ముందు అడ్డగోలుగా 1200 మంది బదిలీ
- కోడ్ తర్వాత రిలీవ్ కావాలని అప్పట్లో ఆదేశం
- ఒక్కొక్కరి నుంచి 4 - 5 లక్షల ముడుపులు
- నాటి మంత్రి బొత్స ఆఫీసు కేంద్రంగానే వసూళ్లు
- ఉపాధ్యాయ సంఘాల నేతలకూ పాత్ర
- ప్రభుత్వం మారడంతో బదిలీల నిలిపివేత
- లబోదిబోమంటున్న ముడుపులిచ్చిన టీచర్లు

సీకే న్యూస్ హైదరాబాద్ : 'రూల్స్ గీల్స్ మాకు పట్టవు. బదిలీల షెడ్యూలు, కౌన్సెలింగ్‌తో సంబంధం లేదు. ముడుపులిస్తే ఎప్పుడైనా బదిలీ చేస్తాం. ఒకటీ అరా కాదు వందల మందిని అడ్డదారిలో మార్చేస్తాం' అనే తరహాలో నిబంధనలను తుంగలో తొక్కి కమీషన్ల కోసం చేసిన ఉపాధ్యాయ అక్రమ బదిలీలకు బ్రేక్ పడింది. ఎన్నికల ముందు బదిలీ ఉత్తర్వులు జారీచేసి, కోడ్ ముగిసిన తర్వాత వారంతా రిలీవ్ కావాలని పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ ఉత్తర్వులు జారీచేశారు. ప్రభుత్వం మారిన నేపథ్యంలో ఆ బదిలీలను నిలుపుదలచేస్తూ ఆయనే గురువారం తాజాగా మరో

వివరాలు 2లో..

టీచర్ల అక్రమ బదిలీలకు బ్రేక్

- మొదటి పేజీ తరువాయి

ఉత్తర్వులు జారీచేశారు. బదిలీల వెనుక రూ.50 కోట్లకుపైగా స్కాం జరిగింది. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ కార్యాలయం కేంద్రంగానే వసూళ్ల పర్వం కొనసాగింది. అక్రమాలను అడ్డుకోవాల్సిన మంత్రే ముడుపుల వసూలుకు గేట్లు తెరిచారు. దీంతో వందల మంది టీచర్లు కోరుకున్న స్థానాల కోసం అడిగినంత సమర్పించుకుని బదిలీ ఆర్డర్లు తెచ్చుకున్నారు. ఒక్కో టీచర్ రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షలు ఇచ్చారు. ఇప్పుడా బదిలీలు ఆగిపోవడంతో ముడుపులిచ్చిన టీచర్లు లబోదిబోమంటున్నారు. ఈ వ్యవహారంలో పాఠశాల విద్యాశాఖలోని కొందరు అధికారులు, కొన్ని ఉపాధ్యాయ సంఘాల నేతల పాత్ర కూడా ఉండటం చర్చనీయాంశంగా మారింది. బదిలీలు చేయిస్తామంటూ అప్పట్లో వీరూ ముడుపులు వసూలు చేశారు. పాఠశాల విద్యాశాఖలో అన్నీ తానై వ్యవహరించే ఓ కమిషనరేట్ అధికారి, రాయలసీమకు చెందిన సచివాలయంలోని పాఠశాల విద్యాశాఖ అధికారి పాత్ర కూడా ఇందులో ఉంది. వారిద్దరే దాదాపు 30 బదిలీలు చేయించారు. సచివాలయంలో కూర్చునే ఇద్దరూ ఈ అక్రమ బదిలీల ఆర్డర్లను తయారుచేశారు. ఇక ఉపాధ్యాయ సంఘాల్లో ఎక్కువ మంది టీచర్లు ఉండే ఓ పెద్ద సంఘం నాయకులు, తెలంగాణలో తప్ప ఏపీలో టీచర్లే లేని ఓ సంఘం నేతలు కూడా ఇందులో తలదూర్చారు. ఏపీ టీచర్లు లేని సంఘంలో రాయలసీమకు చెందిన నేత ఒక్కరే 20 మంది టీచర్లను బదిలీ చేయించారు. ఇప్పుడు బదిలీలు ఆగిపోవడంతో ఈ వ్యవహారం రచ్చకెక్కే అవకాశం కనిపిస్తోంది. బొత్స వద్దకు వెళ్లి ముడుపులు వెనక్కి ఇవ్వాలనే ధైర్యం చేయలేకపోయినా.. ఆ అధికారులు, సంఘాల నేతలను టీచర్లు నిలదీస్తున్నారు. మా డబ్బులు మాకు ఇవ్వండి అంటూ ఫోన్లు చేసి అడుగుతున్నారు.

చేస్తే తప్పేంటి..?

విద్యాశాఖ మంత్రిగా అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన బొత్స సత్యనారాయణే బదిలీల విషయంలో బరితెగించారు. అక్రమ బదిలీలు చేస్తాం అని బహిరంగంగా ప్రకటించారు. మొదట సీఎం కార్యాలయం పేరుతో కొన్ని పేర్లు తయారుచేశారు. ఓ మీడియా సమావేశంలో వీటిపై విలేకరులు ప్రశ్నించగా 'సిఫారసు బదిలీలు చేస్తే తప్పేంటి. ఎమ్మెల్యేలు అడిగితే బదిలీలు కూడా చేయకపోతే ఎలా?' అని అడ్డగోలుగా మాట్లాడారు. ఆ తర్వాత కొంతకాలానికి బొత్స ఆఫీసులోనే ముడుపులు వసూలుచేశారు. ఆ కార్యాలయంలో పనిచేసిన కమలాకర్ అనే వ్యక్తి ద్వారా ఈ నగదు చేతులు మారింది. బదిలీ కావాలంటే కచ్చితంగా కమలాకర్‌ను కలవాల్సిందేననే అనధికారిక నిబంధన పెట్టి అమలుచేశారు. డబ్బులివ్వకుండా ఎవరైనా బదిలీ అడిగితే దరఖాస్తు తీసుకుని పక్కన పడేశారు. కేవలం ముడుపులిచ్చిన వారి దరఖాస్తులనే ప్రాసెస్ చేశారు. నేరుగా మంత్రే దుకాణం తెరవడంతో కమిషనరేట్ అధికారి, సచివాలయం అధికారి కలిసి కొన్ని బదిలీలు చేసుకున్నారు. కాగా, ఇప్పటికే వీరిలో కొందరు కొత్త స్థానాల్లో చేరిపోయారు. మొదట చేసిన బదిలీల్లో ఆర్డర్లు పొందిన వారు కొత్త స్థానాల్లో చేరగా, ఎన్నికల కోడ్‌కు ముందు ఆర్డర్లు పొందినవారు ఆగిపోయారు.

ఆ రోజు ఏంచేశావ్ ప్రవీణ్?

అక్రమ బదిలీల వ్యవహారంలో పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ జోక్యం కూడా ఉంది. గతేడాది మొదట్లో కౌన్సెలింగ్ ద్వారా సాధారణ బదిలీలు చేశారు. ఆ తర్వాత సిఫారసు బదిలీల పేరుతో అక్రమ బదిలీలు ప్రారంభించారు. ఆ సమయంలోనూ ముఖ్యకార్యదర్శిగా ప్రవీణ్ ప్రకాశే ఉన్నారు. ఈ అక్రమాల వ్యవహారం దాదాపు ఆరు నెలలు కొనసాగింది. ఎన్నికల ముందు బదిలీ ప్రక్రియ వేగంగా చేసేందుకు పూర్తిగా సహకారం అందించారు. ఆయనతో పాటు పాఠశాల విద్యాశాఖ ఉన్నతాధికారులంతా ఈ తంతంగానికి వత్తాసు పలికారు. ఇప్పుడు అవి అక్రమ బదిలీలని ఆపేయడంతో 'మాకేం తెలియదు' అన్నట్టు వ్యవహరిస్తున్నారు. అప్పుడు బదిలీ ఆర్డర్ ఇచ్చిన ప్రవీణ్ ప్రకాశ్.. అక్రమాలు కళ్ల ముందు జరుగుతుంటే ఏంచేశాడని టీచర్లు ప్రశ్నిస్తున్నారు.

ఐదేళ్లు అవకాశం ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు

ఐదేళ్ల పాలనలో నిరంతరం ప్రజాసేవ చేశామని, ఈ అవకాశం ఇచ్చినందుకు ప్రజలకు కృతజ్ఞతలని వైసీపీ నేత, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్నారు. ఇకముందు కూడా ప్రజాసేవ కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని చెప్పారు. తమ హయాంలో పేద ప్రజలకు మెరుగైన పాలన అందించామని, రాష్ట్ర అభివృద్ధికి తమ శాయశక్తులా కృషి చేశామని వివరించారు. పేదల జీవన ప్రమాణాలు పెంచామని తెలిపారు. అయినా ప్రజలు తమను ఓడించడానికి కారణం మాకన్నా మెరుగైన పాలన అందిస్తారని ఆశపడి ఉండొచ్చని బొత్స తెలిపారు. మెరుగైన జీవనం, పాలన ఆశించడం ప్రజల తప్పుకాదని చెప్పారు. అల్టిమేట్ గా ప్రజలకు.. ముఖ్యంగా పేద ప్రజలకు మేలు జరగడమే తమకు కావాలని వివరించారు. తాము చేపట్టిన సంక్షేమ పథకాలను కొనసాగించాలంటూ కొత్త ప్రభుత్వానికి బొత్స విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వంలో ఎవరు ఉన్నా సరే ప్రజలకు ఎలా మేలు చేయాలనే ఆలోచించాలని బొత్స చెప్పారు. వైసీపీ కన్నా మెరుగైన పాలన, సంక్షేమాన్ని ప్రజలు కోరుకున్నారని వివరించారు. ప్రజల ఆకాంక్షలను కొత్త ప్రభుత్వం నెరవేర్చాలని, వాటిని అందుకునేందుకు కృషి చేయాలని హితవు పలికారు. ప్రభుత్వం మారితే తమ జీవన విధానం మరింత మెరుగుపడుతుందేమోనని ప్రజలు భావించి ఉండొచ్చని, అదే తమ ఓటమికి కారణమని అనుకుంటున్నట్లు వివరించారు. అది నిజం కావాలని, కొత్త ప్రభుత్వానికి ఆ శక్తిని ఇవ్వాలని దేవుడిని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఐదేళ్ల పాలనలో తాము చేశామంటున్న తప్పులను కొత్త ప్రభుత్వం సరిదిద్దుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా విజయనగరం జిల్లా ప్రజలకు, ఐదేళ్ల పాటు పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు బొత్స సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు. మెగా డీఎస్సీ ప్రకటనకు సంబంధించి జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ మాటలను ప్రస్తావిస్తూ.. ఆ స్థాయిలో ఖాళీలు లేక మెగా డీఎస్సీ ప్రకటించలేకపోయామని బొత్స వివరించారు. పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీ మేరకు మెగా డీఎస్సీ ప్రకటిస్తే తాము కూడా సంతోషిస్తామని చెప్పారు. అల్టిమేట్ గా ప్రజలకు, నిరుద్యోగులకు, పేదలకు మేలు కలగడమే తమకు కావాలని చెప్పారు. చివరగా.. అధికార బాధ్యతల వల్ల మీడియా మిత్రులను అరుదుగా కలిశామని, ఇకపై అప్పుడప్పుడూ కలుసుకుందామంటూ బొత్స సత్యనారాయణ చెప్పారు.

మృత్యు పిడుగులు.. రాష్ట్రంలో 8 మంది దుర్మరణం

- మొదటి పేజీ తరువాయి

పలుచోట్ల వర్షాలు పడ్డాయి. హైదరాబాద్‌లో సాయంత్రం 3గంటల తర్వాత పలుచోట్ల వర్షం పడింది. రోడ్లపై వరద చేరడం, ఫలితంగా ట్రాఫిక్‌జాంతో వాహనదారులు ఇబ్బందిపడ్డారు. నాగర్‌కర్నూలు జిల్లా కల్వకుర్తిలో 7సెం.మీ, ఇదే జిల్లా పెద్దకొత్తపల్లిలో 6.9, సూర్యాపేట జిల్లా మద్దిరాలలో 5, మేడ్చల్ జిల్లా బాచుపల్లిలో 4.3 సెం.మీ వర్షపాతం నమోదైంది. నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలం కాల్వ గ్రామానికి చెందిన మోడపెల్లి ప్రవీణ్(25) పొలం నుంచి ఇంటికి వెళుతుండగా పిడుగుపడి మృతిచెందాడు. ఇదే జిల్లా తానూర్ మండలం ఎల్వత్ గ్రామానికి చెందిన మాగిర్వాడ్ శ్రీ (12) శివార్లో మేకలు కాస్తుండగా, నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలం దండిగుట్టకు చెందిన బానోత్ పీర్యా నాయక్(65) గేదెలు కాస్తుండగా పిడుగుపడటంతో మృతిచెందారు. మెదక్ జిల్లాలో పిడుగుపడి ముగ్గురు మృతిచెందారు. హవేళీఘణ్‌పూర్ మండలం శమ్మాపూర్‌కు చెందిన శెట్టబోయిన సిద్దయ్య(48), ఓరగంటి నందు(23) పూరిగుడెసె నిర్మాణానికి పొరక తీసుకొచ్చేందుకు అడవికి వెళ్లగా పిడుగు పడటంతో మృతిచెందారు.

ఇదే జిల్లా కౌడిపల్లి మండలం పీర్లతండాకు చెందిన ధలావత్ గేమ్యా నాయక్(53) పశువులను మేపుతుండగా పిడుగు పడి చనిపోయాడు. సంగారెడ్డి జిల్లా కోహీర్ మండలం పిచేర్యాగడికి చెందిన గోపాల్(38) పొలం వద్ద ఉండగా పిడుగు పడటంతో మృతిచెందాడు. నాగర్‌కర్నూలు జిల్లా వెల్దండ మండలం పెద్దాపూర్‌కు శివార్లోని పొలంలో పత్తిగింజలు నాటుతుండగా పిడుగు పడి కొమ్మరెక్క జంగమ్మ(45) మృతిచెందింది. ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం బరంపూర్ శివార్లో పిడుగుపడటంతో ఎద్దు మృతిచెందింది. రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం తూర్పుచౌలపల్లిలో పిడుగుపడి ఆవు మృతిచెందింది.

కోడ్ ముగిసింది..

- మొదటి పేజీ తరువాయి

కార్యాలయంలో పని చేస్తున్న ముగ్గురు రాష్ట్ర కేడర్ ఐఏఎసలలో కనీసం ఇద్దరిని తిరిగి ప్రభుత్వంలోకి తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఆసక్తి చూపుతోంది. ముగ్గురికీ సిన్సియర్ అధికారులుగా పేరు ఉండడమే కాకుండా, ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎలాంటి మచ్చ పడకపోవడంతో వారిని ప్రభుత్వంలోకి తీసుకుని, కీలక బాధ్యతలు అప్పగించాలని యోచిస్తోంది. పార్లమెంటు ఎన్నికలు ముగియడం, ఇప్పట్లో కీలక ఎన్నికలు లేకపోవడంతో ఆ ఐఏఎసలను తిరిగి ప్రధాన స్రవంతిలోకి తీసుకోవడానికి కేంద్ర ఎన్నికల సంఘం కూడా అనుమతిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. సీఈవో వికాసరాజ్‌ను మళ్లీ ప్రభుత్వంలోకి తీసుకొని, ఆర్థిక శాఖ బాధ్యతలు అప్పగించవచ్చన్న చర్చ జరుగుతోంది. సీఈఓ కార్యాలయంలో 2003 బ్యాచ్‌కు చెందిన డీఎస్ లోకేషకుమార్ అదనపు సీఈఓగా, 2009 బ్యాచ్‌కు చెందిన సర్ఫరాజ్ అహ్మద్ జాయింట్ సీఈఓగా పని చేస్తున్నారు. వీరిద్దరినీ తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. లూప్ లైన్‌లో ఉన్న అధికారుల్లో ఒకరిని సీఈవోగా నియమించే అవకాశం ఉంది.

బీఆర్ఎస్ కథ ముగిసింది..

- మొదటి పేజీ తరువాయి

అభివృద్ధి చేశామని.. అందువల్లే ప్రజలు ఎనిమిది సీట్లలో బీజేపీకి పట్టం కట్టారని పేర్కొన్నారు. మరో ఆరు చోట్ల రెండో స్థానంలో నిలిచామని, బలమైన ప్రత్యామ్నాయంగా మారామని చెప్పారు. కాంగ్రెస్ ఆరు నెలల పాలనపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లిందని, అందుకే ఎంపీ ఎన్నికల్లో ఆ పార్టీకి ఓట్లు తగ్గాయని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సొంత జిల్లా మహబూబ్‌నగర్‌తో పాటు ఆయన ప్రాతినిధ్యం వహించిన మల్కాజిగిరిలో బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారని తెలిపారు. పసుపు బోర్డు విషయంలో ఎన్నో విమర్శలు చేసినా.. ప్రజలు అర్వింద్‌ను గెలిపించారని చెప్పారు. ఏపీలో ప్రజల తీర్పు హర్షణీయమని అన్నారు. టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు, బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు కిషన్‌రెడ్డి అభినందనలు తెలిపారు.

స్థానిక సంస్థల్లో బీసీలకు 42% వాటా ఇవ్వాలి: లక్ష్మణ్

తెలంగాణలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం వాటా కల్పించాలని, ఆ తర్వాతే ఎన్నికలకు వెళ్లాలని ఎంపీ లక్ష్మణ్ డిమాండ్ చేశారు. గురువారం ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీకి 14 శాతం ఓట్లు వస్తే, లోక్‌సభ ఎన్నికల్లో 35 శాతం ఓట్లు వచ్చాయని తెలిపారు.

కాంగ్రెస్ ఓట్లూ మాకే పడ్డాయి: కొండా

ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎసతో పాటు పలు చోట్ల కాంగ్రెస్ ఓట్లు కూడా తమకు పడ్డాయని చేవెళ్ల బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తెలిపారు. గురువారం మీడియాతో మాట్లాడారు. ఒకవేళ బీఆర్ఎస్ ఓట్లు మాత్రమే తమకు పడి ఉంటే, తాండూరు, వికారాబాద్ వంటి ప్రాంతాల్లో తమకు మెజారిటీ వచ్చేది కాదన్నారు. రాష్ట్రంలో కల్తీ విత్తనాలతో రైతులు సతమతమవుతున్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎసఎస్ ప్రభాకర్ ఆరోపించారు. విద్యుత్తు కోతలతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, సీఎం రేవంత్‌రెడ్డి తక్షణం రైతుల సమస్యలపై సమీక్షించాలని కోరారు.

చినజీయర్ ఆశీస్సులు తీసుకున్న ఈటల

మల్కాజిగిరి ఎంపీగా గెలుపొందిన ఈటల రాజేందర్ ప్రముఖ ఆధ్యాత్మిక గురువు త్రిదండి చినజీయర్ స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. గురువారం రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్‌లోని సమతామూర్తి స్ఫూర్తి కేంద్రంలో ఈటల పూజలు చేశారు. ఈ సందర్భంగా చిన జీయర్ స్వామి.. ఈటలకు శాలువా కప్పి మంగళ శాసనములు, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

పల్లెల్లో రోడ్ల అభివృద్ధిపై దృష్టి పెట్టండి..

- మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. గురువారం సచివాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో పలు అంశాలపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడారు. సీఆర్ఆర్, ఎంఆర్ఆర్ నిధులు వినియోగించి గ్రామీణ రహదారులను అభివృద్ధి చేయాలని చెప్పారు. వర్షాకాలంలో రోడ్లు మరింత పాడయ్యే అవకాశం ఉన్నందున దెబ్బతిన్న రోడ్లను మరమ్మతు చేయాలని సూచించారు. పంచాయతీల్లో మౌలిక సదుపాయాల కల్పన, కొత్త పనులకు ప్రతిపాదనలు పంపాలని కోరారు. ఇప్పటికే పాడైన రోడ్లకు మరమ్మతులు, కొత్త రోడ్ల నిర్మాణం వంటి అంశాలపై అంచనాలు తయారు చేయాలని చెప్పారు. పెండింగ్ పనులను వేగంగా పూర్తి చేయాలని, పనుల్లో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి సీతక్క అధికారులను హెచ్చరించారు.

బీజేపీ దగ్గర కేసీఆర్ సుపారీ: యెన్నం

బీజేపీ దగ్గర సుపారీ తీసుకున్న కేసీఆర్ తన కుటుంబం కోసం లక్షలాది మంది బీఆర్ఎస్ కార్యకర్తలను మోసం చేశారని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. అందుకే మహహబూబ్‌నగర్ పార్లమెంట్‌లో కాంగ్రెస్ ఓడిపోయిందన్నారు. గురువారం గాంధీభవన్‌లో శ్రీనివాసరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ సీఎంకు సొంత జిల్లా అంటూ ఉండదని, రాష్ట్రం అంతా సీఎందే అని పేర్కొన్నారు. కేసీఆర్ మద్దతుతో బీజేపీకి ఓటింగ్ పెరిగిందని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్ బీఆర్ఎస్ ఓట్లను బీజేపీకి బదిలీ చేయడం వల్లనే ఆ పార్టీ 8 సీట్లలో గెలిచిందని టీపీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ ఆరోపించారు. డిసెంబరు 9న తెలంగాణ తల్లి జన్మదినం జరుపుకుంటే తప్పేంటని టీపీసీసీ ఉపాధ్యక్షుడు నిరంజన్ ప్రశ్నించారు. సోనియా నిర్ణయం పట్టుదల వల్లనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందని తెలిపారు. ఈ విషయంలో బీజేపీ ఎంపీ లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలను నిరంజన్ ఖండించారు.

167 కోట్ల స్కాం.. చదలవాడ ఇన్‌ఫ్రా టెక్ పై ఈడీ సోదాలు

- మొదటి పేజీ తరువాయి

నమోదు అయ్యింది. బ్యాంకుల నుంచి లోన్ తీసుకుని ఉద్యోగులు, డైరెక్టర్ల ఖాతాల్లోకి మళ్లించినట్లు గుర్తిం చారు. రుణం ద్వారా పొందిన నిధులను దుర్వినియో గం చేశా రని ఈడీ తెలిపింది. ఉద్యోగులు, డైరెక్టర్ల ఖాతాల్లోకి రుణ మొత్తాలను మళ్లించినట్లు గుర్తించామన్నారు. దారి మళ్లించిన నిధులతో థర్డ్ పార్టీలు, డైరెక్టర్లు, కుటుంబ సభ్యుల పేరిట ఆస్తులు సంపాదించారని చెప్పారు. సోదాల్లో భాగంగా ప్రాపర్టీలకు సంబంధించిన డాక్యుమెంట్‌ల రికవరీ చేసి సీజ్ చేశామని తెలిపారు. నేరారోపణ పత్రాలు, డిజిటల్ పరికరాలను కూడా స్వాధీనం చేసుకున్నామన్నారు. నిధులు మళ్లింపులో తదుపరి విచారణ కొనసాగుతుందని ఈడీ తెలిపింది.

టీడీపీ దాడులతో భయానక వాతావరణం నెలకొంది.. గవర్నర్ వెంటనే జోక్యం చేసుకోవాలి

టీడీపీ దాడులు చేస్తోందని, గవర్నర్ వెంటనే జోక్యం చేసుకోవాలని వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ట్వీట్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు కాకముందే టీడీపీ ముఠాలు స్వైరవిహారం చేస్తున్నాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ దాడులతో అత్యంత భయానక వాతావరణం నెలకొందని జగన్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

"సచివాలయాలు, ఆర్బీకేల్లాంటి ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులను ధ్వంసం చేస్తున్నారు. వైసీపీ కార్యకర్తలకు రక్షణ లేకుండా పోయింది. అధికార పార్టీ ఒత్తిళ్లకు పోలీసు వ్యవస్థ నిస్తేజంగా మారింది. ఐదేళ్లుగా పటిష్ఠంగా ఉన్న శాంతిభద్రతలు పూర్తిగా దెబ్బతిన్నాయి. గవర్నర్ వెంటనే జోక్యం చేసుకుని పచ్చమూకల అరాచకాలను అడ్డుకోవాలి. ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు, ప్రభుత్వ ఆస్తులకు రక్షణగా నిలవాలని విజ్ఞప్తిచేస్తున్నాం. టీడీపీ దాడుల కారణంగా నష్టపోయిన ప్రతి కార్యకర్తకూ, సోషల్ మీడియా సైనికులకు తోడుగా ఉంటాం" అని జగన్ ట్వీట్ చేశారు.

స్టాక్‌మార్కెట్ల స్కాంకు మోదీ, అమిత్ షా పాల్పడ్డారు

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బీజేపీపై సంచలన ఆరోపణలు చేశారు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టాలంటూ నరేంద్ర మోదీ, అమిత్ షా ఇద్దరూ ఎన్నికల ప్రచార సమయంలో ఇన్వెస్టర్లకు ఎందుకు సలహా ఇచ్చారని, ఇదొక పెద్ద స్టాక్ మార్కెట్ కుంభకోణమని రాహుల్ గాంధీ ఆరోపించారు. దీనిపై జాయింట్ పార్లమెంటరీ కమిటీతో (జేపీసీ) విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకుఆయన గురువారం మీడియాతో మాట్లాడారు.

స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టే ఐదు కోట్ల కుటుంబాలకు పెట్టుబడి సలహా ఎందుకు ఇచ్చారంటూ రాహుల్ గాంధీ సందేహాలు వ్యక్తం చేశారు. పెట్టుబడి సలహా ఇవ్వడం వారి పనా అని నిలదీశారు. సెబీ విచారణలో ఉన్న ఒక బిజినెస్ గ్రూపునకు చెందిన ఒకే మీడియా గ్రూపునకు ఇద్దరూ ఎందుకు ఇంటర్వ్యూలు ఇచ్చారని, స్టాక్ మార్కెట్‌ను తారుమారు చేయడానికా అని రాహుల్ గాంధీ ప్రశ్నలు సంధించారు.

బీజేపీకి ఎగ్జిట్ పోల్స్ సంబంధం ఏంటని, ఎన్నికల ఫలితాలు వెలువడడానికి ఒక రోజు ముందు పెద్ద ఎత్తున స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులు పెట్టిన విదేశీ నకిలీ ఇన్వెస్టర్లతో బీజేపీకి సంబంధం ఏంటని అన్నారు. జీతాలపై ఆధారపడిన ఐదు కోట్ల మంది ఇన్వెస్టర్ల పెట్టుబడులతో వారు లాభపడ్డారని పేర్కొన్నారు. ఈ స్కామ్‌పై జేపీసీ ఏర్పాటు చేయాలని, ఇది స్కామ్ అని తాను భావిస్తున్నామని, భారతీయ రిటైల్ పెట్టుబడిదారుల సొమ్ముతో ఎవరో వేల కోట్ల రూపాయలు సంపాదించారని రాహుల్ ఆరోపించారు. ప్రధానమంత్రి, కేంద్ర హోంమంత్రి ఇద్దరూ పెట్టుబడుల సలహా ఇచ్చారు కాబట్టి విచారణ జరపాలని అన్నారు.

కాగా లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం దేశీయ స్టాక్ మార్కెట్లు సరికొత్త గరిష్ఠాలను తాకుతాయని మే 23న ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. జూన్ 4న బీజేపీ రికార్డు స్థాయి విజయం సాధిస్తుందని, స్టాక్ మార్కెట్ కూడా కొత్త రికార్డులను సృష్టిస్తుందని తాను నమ్మకంగా చెప్పగలనని అన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలోనూ 8 ఎంపీ సీట్లు రాలే

- మొదటి పేజీ తరువాయి

ఆయన మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నారని చెప్పారు. లోక్ సభ ఎన్నికలో బీఆర్ఎస్ డిపాజిట్లు కోల్పోయిందన్నారు. మెదక్, కరీంనగర్ లోనూ బీఆర్ఎస్ పార్టీ మూడో స్థానానికి పడిపోయిందన్నారు.

కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు లక్ష్మణ్. అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కాంగ్రెస్ సర్కార్ పై ప్రజా వ్యతిరేకత వచ్చిందని చెప్పారు. భారాస ఎమ్మెల్యే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతారని మంత్రులు చెబుతున్నారని.. ఆ పార్టీ త్వరలోనే ఖాళీ అవుతుందని అన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం భాజపా ఎంపీలు కట్టుబడి ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్ని కుట్రలు పన్నినా ప్రజలు మోదీ ప్రభుత్వాన్ని గెలిపించారని లక్ష్మణ్ అన్నారు.

హ్యాట్సాఫ్ కల్యాణ్ బాబు

- మొదటి పేజీ తరువాయి

చెమర్చాయి..! జగమంత కుటుంబం నాది అంటూ ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో కదంతొక్కి ఘన విజయం అందుకున్న జన సేనాని పవన్ కల్యాణ్‌కు సొంత కుటుంబ సభ్యుల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. ఢిల్లీలో ప్రధాని మోదీ ఆధ్వర్యంలో సాగిన ఎన్డీఏ సమావేశంలో పాల్గొన్న అనంతరం పవన్ కల్యాణ్ గురువారం తొలి సారిగా హైదరాబాద్‌లోని తన పెద్దన్నయ్య మెగాస్టార్ చిరంజీవి ఇంటికి వచ్చారు. దీంతో యావత్ మెగా కుటుంబం ఆనందంలో మునిగిపోయింది. భార్య అన్నా లెజ్‌నోవా, కుమారుడు అకీరా నందన్‌తో కలిసి వచ్చిన పవన్‌ను కారు దిగిన వెంటనే అన్న కుమారులు, హీరోలు రాంచరణ్, వరుణ్‌తేజ్ కౌగిలించుకుని సాదరంగా ఆహ్వానించారు. వదిన సురేఖ చేయి పట్టుకుని ఇంట్లోకి తీసుకువచ్చి వీరతిలకం దిద్దారు. అమ్మ అంజనాదేవి గుమ్మడికాయతో దిష్టి తీశారు. అక్కచెల్లెలు హారతిచ్చిన అనంతరం.. బయటకు వచ్చిన చిరంజీవికి పవన్ చెప్పులు విడిచి మరీ పాదాభివందనం చేశారు. చిన్న తమ్ముడిని గట్టిగా హత్తుకుని చిరు ముద్దాడి.. భారీ పూలమాలను మెడలో వేశారు. ఈ దృశ్యం చూసి సోదరుడు నాగబాబు భావోద్వేగంతో కంటతడి పెట్టారు. తల్లిదండ్రుల సమక్షంలో బాబాయ్ పవన్‌కు పుష్పగుచ్ఛం అందించిన రాంచరణ్ పాదాభివందనం చేశారు. ఇంతలో ఆయన భార్య ఉపాసన రావడంతో అందరూ కలిసి గ్రూప్ ఫొటోకు పోజిచ్చారు. నాగబాబు, ఆయన భార్య, కుమారుడు వరుణ్‌తేజ్, ఆయన భార్య లావణ్య త్రిపాఠిలూ పవన్ దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం "డియర్ కల్యాణ్ బాబు హ్యాట్సాఫ్" అని రాసి ఉన్న కేక్‌ను అమ్మ, వదినలతో కలిసి పవన్ కట్ చేశారు. పవన్-లెజ్‌నోవాలకు చిరంజీవి దంపతులు కొత్త దుస్తులు పెట్టారు. ఈ కార్యక్రమం అనంతరం పవన్ అమ్మ అంజనాదేవి, వదిన సురేఖకు పాదాభివందనం చేశారు. వేడుకలో నిర్మాత అల్లు అరవింద్, ఆయన కుమారుడు, హీరో అల్లు అర్జున్ మాత్రం కనిపించలేదు. మరోవైపు అకీరా నందన్ తండ్రిపై రూపొందించిన ఓ వీడియోను రేణూదేశాయ్ సోషల్ మీడియాలో షేర్ చేశారు. పవన్ నటించిన చిత్రాల్లోని పవర్‌ఫుల్ డైలాగ్‌లు, యాక్షన్ స్టిల్స్‌ను వాడుతూ.. దివంగత మైకేల్ జాక్సన్ పాట 'దే డోంట్ కేర్ అబౌట్ అజ్'ను బ్యాక్ గ్రౌండ్‌లో ఉపయోగించారు. ఈ వీడియోను పవన్ అభిమానులు షేర్ చేస్తున్నారు. ఎన్నికల ఫలితాలకు ముందే దీనిని అకీరా ఎడిట్ చేశారని రేణూదేశాయ్ తెలిపారు.

గౌరవ ఐకానిక్ పీస్ డాక్టరేట్ అందుకున్న బిషప్ డాక్టర్ పీటర్ నాయక్ లకావత్

సికె న్యూస్ ప్రతినిధి :మానవ హక్కుల పోరాటం మరియు సామాజిక సేవలో ఐకానిక్ పీస్ అవార్డ్ కౌన్సిల్ అనే సంస్థ ఒడిశా, ఛత్తిష్ ఘర్డ్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, గుజరాత్, ఉత్తరప్రదేశ్, బీహార్, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలలో సమాజం కొరకు మరియు మానవ హక్కుల కొరకు బిషప్ డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ చేస్తున్న సేవలను దృష్టిలో పెట్టుకొని ప్రతిష్టత్మాక గౌరవ ఐకానిక్ పీస్ డాక్టరేట్ అవార్డుతో సత్కారించినట్లు వారు మీడియాకు తెలిపారు. ఐకానిక్ పీస్ అవార్డ్ కౌన్సిల్ యాజమాన్యం చూపిన ప్రోత్సాహన్ని బట్టి డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ చాలా సంతోషాన్ని వ్యక్తం చేశారు. మరియు ఈ నేపథ్యంలో తనను ఎన్ను తట్టి ప్రోత్సహించిన ఐకానిక్ పీస్ అవార్డ్ కౌన్సిల్ యాజమాన్యంకు డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ కృతజ్ఞతలు తెలిపారు..

'విద్యా వాలంటీర్లను వీధుల్లోకి తీసుకోవాలని వినతి'

సి కే న్యూస్ (సంపత్) జూన్ 06:ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల స్థానాలలో విద్యా వాలంటీర్ల సేవలను వినియోగించుకోవాలని కోరుతూ ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డిని విద్యా వాలంటీర్ల సంఘం రాష్ట్ర నాయకులు గురువారం హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమను వీధుల్లోకి తీసుకోవాలని కోరుతూ ఆయనకు విద్య వాలంటీర్లు వినతిపత్రం అందజేశారు. ఉపాధ్యాయుల కొరత వలన ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందటం లేదని వారు తెలిపారు. ఈ అంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు విద్యా వాలంటీర్లు తెలిపారు.

ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసిన- మేడి స్వామి మౌర్య

సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ బీర్ల ఐలయ్య పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి రక్తదానం చేసిన జర్నలిస్ట్ మేడి స్వామి మౌర్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం అంటే ప్రాణధానం మన రక్తం ఇవ్వడం వలన ఒక నిండు ప్రాణం నిలబడుతుంది అని తెలిపారు

విప్,ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టి జె యు జిల్లా అధ్యక్షులు షానూర్



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :యాదగిరిగుట్ట టౌన్ ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య జన్మదిన సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలోని వారి నివాసం వద్ద ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల కార్యక్రమంలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ షానూర్.. వారితోపాటు జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నబతిని మత్స్య స్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న, విశ్వబ్రాహ్మణ జర్నలిస్ట్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాములపర్తి లక్ష్మీనారాయణ, ఆలేరు మండల ప్రధాన కార్యదర్శి గంగదారి శ్రవణ్, కోశాధికారి చింత కింది కృష్ణ, ఎలుగల శ్రీనివాస్, సిద్ధార్థ, తదితరులు పాల్గొన్నారు.

ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు

- ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.
- చెరువు అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , డాక్టర్ మట్టా దయానంద్.

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్. మండలం పరిధిలోని గంగారాం గ్రామం లో గ్రామ సీనియర్ నాయకులు దాసరి చిట్టినాయన వారి కుమారుడు దాసరి మధు మోహన్ రెడ్డి గంగారాం గ్రామ అభివృద్ధి కాంక్షిస్తూ స్వచంధం గా గ్రామ అభివృద్ధి కీ ముందుకు వచ్చి సొంత ఖర్చులతో గంగారాం గ్రామం లో గ్రామ చెరువు చుట్టూ మట్టితో కట్టలు పోసి ఆహ్లాద వాతావరణం ఏర్పాట్లు మరియు పిక్ నిక్ స్పాట్ గా తీర్చి దిద్దటానికి ఏర్పాట్లు మరియు బేతుపల్లి చెరువు లో ప్రతి సంవత్సరం బతకమ్మ మరియు గణేష్ నిమజ్జనం రోజు నిమజ్జన కార్యక్రమం రోజు అనేక ఇబ్బందులు బేతుపల్లి చెరువు కట్టమీద జరుగుతున్న సందర్భంగా బేతుపల్లి చెరువు కట్ట మీద "ర్యాంప్ " లు ఏర్పాట్లు మరియు గంగారాం గ్రామం లో సుమారు 150 స్తంబాలు వాటి లైన్ అయ్యో ఖర్చు చేస్తున్న సందర్భంగా వాటిని సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పరిశీలించి గ్రామ అభివృద్ధి కీ సహకరిస్తున్న దాసరి మధు మోహన్ ని అభినంధిచి, గంగారాం, బేతుపల్లి చెరువు లు అధికారులు తో కలిసి పరిశీలించి ఈ పనులను తక్షణ ఏర్పాట్లు చెయ్యమని తెలియజేసినరు. గంగారాం గ్రామ ప్రజలు గత ప్రభుత్వ హయం లో గ్రామ చెరువు, గ్రామ కంఠ భూములు కబ్జా అయ్యిన సంగతి ఎమ్మెల్యే కు పిర్యాదు చెయ్యగా ఎమ్మెల్యే, దయానంద్ మాట్లాడుతూ గత ప్రభుత్వ సమయం లో గ్రామ చెరువు భూమి, గ్రామ కంఠం భూములను అధికారులు తో దర్యాప్తు చేపించి ఎంతటి వారిని నా ఉపేక్షించేది లేదు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మండలం, గంగారాం, బేతుపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మతోన్మాద విధానాలపై రాజీలేని పోరాటం

- సిపిఎం రాష్ట్ర నాయకులు బండారు రవికుమార్

సీకే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్: ప్రజలను మభ్యపెట్టే మతోన్మాద విధానాలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ అన్నారు గురువారం సిపిఎం జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులు కొల్లాపూర్ మండలం, సింగోటం గ్రామంలో రెండవ రోజు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతం పేరుతో కులం పేరుతో రాజకీయాలు చేసే ప్రయత్నం రాజకీయ పార్టీలు చేస్తున్నాయని అన్నారు మతోన్మాదంతో రాజకీయం చేసిన బిజెపికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి ప్రజలు చెప్పారని అన్నారు మెజార్టీ మతోన్మాదమైన మైనారిటీ మతోన్మాదమైన దేశ అభివృద్ధికి ప్రమాదకరమని అన్నారు మతోన్మాదం ప్రజల మధ్య చీలికలు తెస్తుందని ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు కులము మతము ప్రాంతీయతత్వం మనిషికి మత్తుమందు లాంటిదని వాటిపట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పిలుపునిచ్చారు కులం మతం ప్రాంతీయతత్వానికి విరుగుడు మార్క్సిజమేనని ఆయన అన్నారు మార్క్సిస్టు దృక్పథంతో ప్రజలను ఐక్యం చేసి ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి ఆంజనేయులు, ఆర్ శ్రీనివాస్, శ్రీ ఆంజనేయులు, మండల కార్యదర్శి బూర్గం శివవర్మ యాదవ్, జిల్లా నాయకులు ఈశ్వర్, తారా సింగ్, కిరణ్, సలీం,జల్లాపురం సురేందర్, రాజు, సంజు, కార్తీక్, అశోక్, మధు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ ఐలయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టి జేయు జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబిక

సి కే న్యూస్ (సంపత్) జూన్ 06:ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బిర్లా ఐలయ్య జన్మదిన సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలోని వారి నివాసంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ దూడల అంబిక ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు..

ధర్మసాగర్ డిసిసి బ్యాంకులో డిపాజిట్ సౌకర్యం కలదు

సి కె న్యూస్ ధర్మసాగర్ మండలం హనుమకొండ జిల్లా ప్రతినిధి కమలాకర్ జూన్ 6: ధర్మసాగర్ డీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది డిపాజిట్ పథకం కింద 8.10/: అత్యధిక వడ్డీ, డిపాజిట్ సౌకర్యం మన డీసీసీ బ్యాంక్ అందిస్తున్న సందర్భంగా ధర్మసాగర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము పరిధిలో అవగహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమం లో డీసీసీ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్ , సూపర్వైజర్ శ్రీనివాస్ రెడ్డీ , ధర్మసాగర్ పిఎసిఎస్ సీఈఓ. పి రాజిరెడ్డి , ఆఫీస్ సిబ్బంది ఆవుల కుమారస్వామి, కలకోటి మురళీకృష్ణ, బొడ్డు ప్రభుదేవ్ పోలుమారి ప్రవీణ్ కుమార్,రాజేందర్ రైతులు హమాలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

సీకే న్యూస్ గూడూరు ప్రతినిధి రమణయ్య :ఎలక్షన్ ఫలితాలలో అధిక ఓట్లతో గెలుపొందిన నియోజకవర్గ అభ్యర్థి పాశం సునీల్ కుమార్ గారి%ప్త%ని గూడూరు పట్టణం అశోక్ నగర్ లోని వారి స్వగృహం నందు నాయకులు కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు,అధికారులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు వారు మాట్లాడుతూ.... నన్ను ఇంత ఆదరించి అధిక ఓట్లతో గెలిపించిన నియోజకవర్గ ప్రజానీకానికి ఋణపడి ఉంటానని అన్నారు.
మీలో ఒకడిని, మీ కష్టాలు తెలిసిన వాడిగా, లోకల్ గా నన్ను ఇంత ఆదరించిన మీ అందరి అభిమానానికి కృతజ్ఞతుడుని

పార్టీ కోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులకు పేరు పేరునా కృతజ్ఞతలు....
మీరు చేసిన మేలు మరువలేనిది, అందరం కలసి పనిచేద్దాం,నియోజకవర్గంను మరింత అభివృద్ధి చేసుకుందాం అని అన్నారు.

పండుగలాగా బీర్ల ఐలయ్య పుట్టినరోజులు వేడుకలను జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు...

సి కే న్యూస్ ఆలేరు నియోజకవర్గం ప్రతినిధి (సందెన శంకర్) జూన్ 6,ఆలేరు నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలను గురువారం పండగలాగా జరిగాయి, ఆలేరు కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఘనంగా కార్యక్రమం నిర్వహించి పేదలకు పండ్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షుడు ఎంఏ ఎజాస్, లోకేష్ బరిగే శ్రీనివాస్, యాట రాము, సంపత్, కటకం రవి, బీజని భాస్కర్, బొద్దుల శ్రీనివాస్ తిరుగుతుల చిన్న కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు రావాల్సిన బకాయిలు తక్షణమే చెల్లించాలి.

- తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్.

సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్. ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల కోసం జరిగిన సర్వసభ్య సమావేశంలో తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు నిమ్మటూరు రామకృష్ణ పాల్గొని మాట్లాడారు మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్స్ పనిచేస్తున్న కార్మికులకు గత విద్యా సంవత్సరం సంవత్సరానికి రావలసిన పెండింగ్ బిల్లులు కోడిగుడ్ల బిల్లులను మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న రెండు వేల వేతనం అల్పాహారం బిల్లులను ఈ నెల పదో తారీకు లోపులో చెల్లించాలని ఆయన కోరారు .
ఇప్పటికే మధ్యాహ్న భోజన కార్మికులు కిరాణా కోట్ల వద్ద కూరగాయల కోట్లు వద్ద కోడిగుడ్లు కోట్లు వద్ద అప్పులు చేసి ఉన్నారని ఈనెల జూన్ 12న స్కూలు రీఓపెనింగ్ సందర్భంగా మళ్లీ మధ్యాహ్నం కార్మికులు పిల్లలకు వంట వండి వడ్డించాలంటే కిరాణా కిరాణా సరుకులు కూరగాయలు ఎగ్స్ వంట గ్యాస్ తదితరులు కొనుక్కోవాలంటే డబ్బులు అవసరం కాబట్టి పాత పెండింగ్ బిల్లులు వేతనాలను తక్షణమే ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని రామకృష్ణ కోరారు.
ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సత్తుపల్లి మండల కార్యదర్శి తెలగారపు రామారావు మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాల కుంట వెంకమ్మ ప్రధాన కార్యదర్శి మహాదేవ లక్ష్మి ఎన్ కృష్ణవేణి టి కనకదుర్గ కే నాగలక్ష్మి బి సుజాత అనసూర్య జరీనా వసంత సీత నాగమణి రావులమ్మతదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 పరీక్ష నిర్వహణను పక్కాగా నిర్వహించాలి.. నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలి....

- జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే

సి కే న్యూస్ (సంపత్) జూన్ 06:గ్రూప్-1 పరీక్ష నిర్వహణను పక్కాగా నిర్వహించాలని,నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు.గురువారం నాడు కలెక్టరేటు సమావేశ మందిరంలో ఛీఫ్ సూపరిటెండెంట్లు, డిపార్టుమెంట్ ఆఫీసర్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్స్, బయోమెటిక్ ఆఫీసర్లకు గ్రూప్-1 పరీక్ష నిర్వహణపై జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ...%ఉ+ూాజ% ద్వారా ఈనెల 9 వ తేదీన నిర్వహించబడుతున్న గ్రూప్ -1 పరీక్ష ఏర్పాట్లు పక్కాగా నిర్వహించాలని, పరీక్ష వ్రాసే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పరీక్షా కేంద్రాలలో అన్ని వసతులు ఉండాలని ఆదేశించారు. ఛీఫ్ సూపరింటెండెంట్లు పరీక్ష నిర్వహణను చేపట్టాలని,డిపార్ట్మెంట్ ఆఫీసర్లు కేంద్రాలలో సీటింగ్ అరేంజ్మెంట్, వసతులు పరిశీలించాలని,ఆడ మగ అభ్యర్థులకు విడివిడిగా తనిఖీ ఏర్పాట్లు చేయాలని, ఇతరులను అనుమతించవద్దని,ఫ్లయింగ్ స్క్వాడ్స్ యాక్షన్ ప్లాన్ కార్యాచరణతో పరీక్షాల కేంద్రాలను పరిశీలించాలని, పరీక్ష రోజున ప్రతి సెంటర్ మూడు సార్లు పరిశీలించాలని, ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు అభ్యర్థుల ఐడి కార్డులతో హాల్ టిక్కెట్లను పరిశీలించాలని,పరీక్షా కేంద్రాలలో ఎవరికీ మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని,ఒక చీఫ్ సూపరింటెండెంట్ కు మాత్రము ఎమర్జెన్సీ కోసం అనుమతి ఉందని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు పరీక్ష వ్రాసే అభ్యర్థులు కొన్ని సూచనలు, జాగ్రత్తలు పాటించాలని తెలియచేస్తూ కోరుతూ...ఈ నెల 9 వ తేదిన జరిగే గ్రూప్-1 పరీక్ష నిర్వహణకు 9 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఉదయము 10.30 గంటల నుండి మద్యాహ్నం 01.00 గంటల వరకు పరీక్ష జరుగుతుందని,సుమారు 3349 అభ్యర్థులు హాజరగుతున్నారని తెలిపారు.పరీక్ష కేంద్రాల గురించి, హాల్ టికెట్ డౌన్ లోడ్ గురించి జిల్లా స్థాయి హెల్ప్ లైన్ నెం. 8331997006, 8331997037 సంప్రదించవచ్చునని సూచించారు. హాల్ టికెట్ ను %ఖ్ట్రజూ://ష్ణష్.ంజూంష్ఎ.స్త్రశీజ.అఅ% వెబ్ సైట్ నుండి డౌన్ లోడ్ చేసుకోవాలని, హాల్ టికెట్ ను %ూ%4 పేపర్ నందు ప్రింట్ తీసుకోవాలని తెలిపారు.హాల్ టికెట్‌లోని నిర్దేశిత స్థలంలో అభ్యర్థి లేటెస్ట్ ఒరిజినల్ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోను గమ్‌తో అతికించాలని, అభ్యర్థులు పరీక్షహాలుకు హాల్ టికెట్ తో పాటుగా ఆధార్ కార్డు, పాస్ పోర్ట్, పాన్ కార్డ్, ఓటరు ఐడి కార్డు, ఇతర ప్రభుత్వ ఫోటో గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి మరియు బ్లూ / బ్లాక్ బాల్ పాయింట్ పెన్ ను తప్పనిసరిగా తీసుకెళ్లాలని, ఒకవేళ హాల్ టికెట్ లో ఫోటో సరిగా ముద్రణ కాకపోయినా, లేదా కనిపించనట్లయితే అభ్యర్థి గెజిటెడ్ అధికారి/ అభ్యర్థి చివరగా చదివిన సంస్థ ప్రిన్సిపాల్ చేత ధృవీకరించబడిన మూడు (3) పాస్‌పోర్ట్ సైజు ఫోటోలను, అండర్‌టేకింగ్ ఫామ్ (%ూూాజ% వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న ఫార్మాట్‌తో) తో పాటుగా తీసుకురావాలి. అట్టి ఫోటోలు, అండర్‌టేకింగ్ ఫామ్ ను పరీక్ష హాల్‌లోని ఇన్విజిలేటర్‌కు సమర్పించినట్లయితే అభ్యర్థి పరీక్షకు అనుమతించబడతారని, లేనట్లయితే అభ్యర్థిని పరీక్ష హాల్ లోకి అనుమతించబడరని తెలిపారు.అభ్యర్థులు పరీక్ష సమయం పూర్తయ్యే వరకు పరీక్ష హాలు నుండి బయటకు వెళ్ళేందుకు అనుమతించబడరని, పరీక్ష హాలును వదలి వెళ్ళే ముందు, అభ్యర్థి %ూవీ=% ఆన్సర్ షీట్ ను ఇన్విజిలేటర్‌కు అందజేయాలని,

బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ ద్వారా అభ్యర్థి తన బయోమెట్రిక్ ను క్యాప్చర్ చేసే వరకు పరీక్ష హాలు నుండి బయటకు అనుమతించబడరని, అభ్యర్థి ఎవరైనా తన బయోమెట్రిక్ ను ఇవ్వకపోతే వారి %ూవీ=% ఆన్సర్ షీట్ మూల్యాంకనం చేయబడదని తెలిపారు.చేతులకు మెహంది, టాటూలతో పరీక్షకు వెళ్లకూడదని,ఒకవేళ ఉంటే బయోమెట్రిక్ చేయుటకు తంబ్ ఇంప్రెషన్ పడకపోవచ్చునని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు షూస్, సాక్స్ ధరించరాదని, కేవలము చెప్పులు మాత్రమే ధరించాలని, పరీక్ష కేంద్రము లోనికి ప్రవేశించడానికి ఉదయము 09.00 గంటల నుండి 10.00 గంటల వరకు అనుమతి ఉంటుందని, ఉదయం 10.00 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైననూ పరీక్ష హాలు లోనికి అనుమతించబడరని, పరీక్ష కేంద్రము మెయిన్ గేట్ ఉ.10.00 గం.లకు మూసివేయబడుతుందని తెలిపారు.పరీక్షకు హాజరయ్యే అభ్యర్థికి ఒకవేళ చేతులు లేకపోతే సహాయకులు కావాలి అని ముందుగానే దరఖాస్తు చేసినవారికి మాత్రమే పరీక్ష కేంద్రము వారు స్క్రైబ్ ను ఇస్తారని, అనుమతి లేకుండా ఎవరూ సహాయకులను తీసుకురాకూడదని తెలిపారు. అభ్యర్థులు పరీక్షకు కనీసం ఒకరోజు ముందుగా తమ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి, పరీక్షా కేంద్రం యొక్క ఖచ్చితమైన ప్రదేశాన్ని తెలుసుకోవాలని కోరారు.పరీక్ష కేంద్రము లోకి వాటర్ బాటిల్ అనుమతించరని, పరీక్ష కేంద్రం వారే త్రాగు నీటి సౌకర్యము కల్పిస్తారని,

పరీక్ష కేంద్రము లోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు, మొబైలు ఫోన్ లు, కాలిక్యులేటర్లు,చేతి గడియారాలు , హాండ్ బ్యాగ్ లు, బ్లూటూత్ డివైస్ లు, పెన్ డ్రైవ్ లు, రైటింగ్ ప్యాడ్ లు, తెల్ల కాగితాలు అనుమతించబడవని,పరీక్ష కేంద్రము వద్ద వస్తువులు భద్రపరచడానికి కమిషన్ ఎలాంటి క్లోక్ రూమ్/ స్టోరేజీ సౌకర్యం కల్పించలేదని, కాబట్టి అభ్యర్థులు ఇట్టి విషయాన్ని గమనించాలని సూచించారు.

పరీక్ష వ్రాసే అభ్యర్థుల సౌలభ్యం కోసం, సమయాన్ని అంచనా వేయడానికి ప్రతి అరగంట పూర్తయిన తర్వాత హెచ్చరిక బెల్ మోగించబడుతుందని,

పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఈ సూచనలు పాటించాలని కోరారు.పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మాస్టర్ ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాథ రెడ్డి శిక్షణ ఇచ్చారు.కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.నారాయణ రెడ్డి, %ఉ+ూాజ% రీజనల్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ డాక్టర్ బాలాజీ, వ్యవసాయ శాఖ ఏడి నీలిమ, అధికారులు పాల్గొన్నారు.

అంగన్వాడీ ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూన్ 06,ఐసిడిఎస్ దుమ్ముగూడెం ప్రాజెక్టు ఎ ఎస్సార్ సెక్టర్ పరిధిలో రాజుపేట కాలనీ, భూదేవి నగర్, ఎంపీ కాలనీ అంగన్వాడీ నందు బడిబాట కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సెక్టర్ సూపర్వైజర్ వై సావిత్రి హాజరయ్యారు. 3 మూడు సంవత్సరాలు నిండిన పిల్లల్ని అంగన్వాడి సెంటర్లో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులకి వివరించారు. ప్రీ స్కూల్ టైం టేబుల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందని వివరించారు. అలాగే అంగన్వాడి కేంద్రం నందు పౌష్టికాహారం, పాలు, గుడ్లు, పప్పు, ఆకుకూరలతో భోజనం అందిస్తున్నట్లు వివరించారు. ఐదు సంవత్సరాలు నిండిన పిల్లల్ని ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలన్నారు. ఈ బడిబాట కార్యక్రమంలో రాజుపేట స్కూల్ హెచ్ ఎం, స్కూల్ టీచర్స్, అంగన్వాడీ టీచర్స్ సుభద్ర, తిరుపతమ్మ, పద్మ మరియు తల్లులు పాల్గొన్నారు.

5 నెలల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి.....

- సిఐటియు ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికుల నిరసన

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూన్ 06,ఐదు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను వెంటనే విడుదలను చేయాలని కోరుతూ సిఐటియు భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా హాస్ప ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మచారి మాట్లాడుతూ భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో కొత్త కాంట్రాక్టర్ వచ్చిన దగ్గర నుండి కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. గత ఐదు నెలల నుండి వేతనాలు లేకుండా కార్మికులు ఎలా పనిచేస్తారని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు విడుదల చేయాలని గత ఫిబ్రవరి నెలలో ధర్నా నిర్వహించగా ఆసుపత్రి సూపర్డెంట్ రామకృష్ణ ద్వారా ఐటిడిఎపిఓ జీతాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారని ఆ హామీ నేటికీ అమలు కాలేదని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేసి ఐదు నెలల పెండింగ్ వేతనాలు ఇస్తేనే కార్మికులు పనిలోకి వెళ్తారని ఆయన హెచ్చరించారు. అనంతరం హాస్పటల్ సూపర్డెంట్ ఆదేశాల మేరకు హాస్పిటల్ ఆర్ఎమ్ఓ రాజశేఖర్ తో చర్చలు జరపగా ఈనెల 9 తారీఖు నాటికి పెండింగ్ ఐదు నెలల జీతాలు పై అధికారులతో మాట్లాడి ఎకౌంట్లో వేస్తామని సూపర్డెంట్ ఎం రామకృష్ణ హామీ ఇచ్చారు. అనంతరం కార్మికులు సమ్మె నోటీసు అందించారు.

ఈనెల 9న కార్మికుల ఎకౌంట్లో వేతనాలు పడకుంటే పది నుండి సమ్మెలోకి వెళ్తామని కార్మికులు హెచ్చరించారు. వేతనాలు విడుదల చేయకుంటే కార్మికులు దిగేస్ సమ్మెకు ప్రభుత్వం ఐటీడీఏ పీవో మరియు ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి సంఘీభావం తెలపగా సిఐటియు సీనియర్ నాయకులు బండారు శరత్ బాబు, వైవి రామారావు, పి సంతోష్ కుమార్, ఎన్ నాగరాజు, ఉపేందర్, ఉబ్బ రమా, కృష్ణ, శ్రీకాంత్, రమాదేవి, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా సిఆర్ 110వ జయంతి.

- చంద్ర రాజేశ్వర్రావు చిరస్మరణీయుడు.
- సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూన్ 06,కొత్తగూడెం : దేశంలో భూపోరాలకు శ్రీకారం చుట్టి నిరుపేదల జీవనోపాది కల్పించిన చంద్ర రాజేశ్వరరావు చిరస్మరణీయుడని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా అన్నారు. సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి చంద్ర రాజేశ్వర్రావు 110వ జయంతిని గురువారం శేషగిరిభవన్లో ఘనంగా నిర్వహించారు. తొలుత సిఆర్ చిత్ర పఠానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్ మాట్లాడారు. జమీందారి కుటుంబంలో జన్మించి కమ్యూనిస్టు ఉద్యమాలకు ఆకర్షితుడై తన యావదాస్తిని పేదలకు పంచిన మహానీయుడని కొనియాడారు. పేదలకు భూమి దక్కితనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని విశ్వసించిన సిఆర్ దేశవ్యాప్త భూపోరాటాలకు నాందిపలికాడన్నారు. మహిళలపై దాడులు, అరాచకాలను అరికట్టేందుకే, ఉద్యమాలను అనిచివేతను

పూనుకుంటున్న ప్రభుత్వాలకు అడ్డుకట్ట వేసేందుకు ఉద్యమాల్లో పాల్గొనే ప్రజలకు రక్షణ కల్పించేందుకే ఆరు దశాబ్దాల క్రితమే జనసేవాదళ్ను ఏర్పాటు చేసిన ముందు చూపు ఉన్న మహానేత అని కొనియాడారు. రోజురోజుకు పెరుగుతున్న అంతరాలు, మనోన్మాదం దేశానికి ప్రమాదకరంగా మారాయన్నారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన నాటి నేతలను ఆదర్శంగా తీసుకొని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసుఎల్లయ్య, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, నాయకులు బత్తుల సురేష్, జహీర్, గుత్తుల శ్రీను, ఇర్ఫాన్, యాకూబ్, పున్నంసింగ్, సోమయ్య, లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోలంపల్లిలో బడిబాట

చేగుంట జూన్ 06 (సి.కె న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ నిర్ణయం ప్రకారం ప్రాథమిక పాఠశాల పోలంపల్లిలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రుల సమావేశాన్ని ఏర్పాటు చేసి బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించాలని డ్రాపౌట్స్ లేకుండా చూడాలని ప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములు పేర్కొన్నారు. విద్యార్థుల సంఖ్య పాఠశాలలో పెంచే విధంగా గ్రామస్తులు తగు శ్రద్ధ వహించాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సురేష్ మాట్లాడుతూ ఐదు సంవత్సరాల దాటిన పిల్లలను ప్రతి ఒక్కరిని ప్రైవేట్ స్కూళ్లకు కాకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని సూచించారు. పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న కనీస సౌకర్యాలు బాగున్నాయని ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులు సుమలత భాగ్యమ్మ పేర్కొన్నారు. సమావేశం అనంతరం తల్లిదండ్రులచే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్. మమత, ఆశా కార్యకర్త లక్ష్మి వాటర్ మెన్ గరిగ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ గారిని మర్యాదపూర్వకంగా కలిసిన వలిగొండ మండల నాయకులు ఎమ్మె లింగస్వామి.

సి కె న్యూస్ ప్రతినిధి వలిగొండ మండలం బాలరాజు జూన్ 6.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మె. లింగస్వామి. ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపినారు.

ఆలేరు ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వలిగొండ మండలం నాయకులు ఎమ్మె లింగస్వామి.

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 6.
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల నాయకులు ఎమ్మె లింగస్వామి . ఈరోజు ఆలేరు ఎమ్మెల్యే బిర్ల ఐలయ్య జన్మదిన వేడుకల్లో పాల్గొని. శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానం చేసి భోకీ అందించినారు.

ఓసి-2 నూతన కార్యాలయం, కే పి యు జి ప్రధాన రహదారి రైల్వే అండర్ బ్రిడ్జి వరద నీరు మళ్లించాలి.

- లేదా ప్రత్యామ్నాయ మార్గం చూపించాలి
- ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ఇన్ చార్జ్ జిఎం లక్ష్మీపతి గౌడ్ కి వినతి పత్రం అందజేత.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూన్ 06,
ఓసి-2 నూతన కార్యాలయం మరియు కే పి యు జి ప్రధాన రహదారి రైల్వే అండర్ బ్రిడ్జి వరద నీరు మళ్లించాలి లేదా ప్రత్యామ్నాయ మార్గం చూపించాల నీ కోరుతూ ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం మణుగూరు ఏరియా ఇన్ చార్జ్ జిఎం తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ కి వినతి పత్రం అందజేసినట్లు గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నాసర్ పాషా తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీకే ఓ సి సెక్షన్-2 నూతన క్షేత్ర కార్యాలయం (సైట్ ఆఫీస్)కొండాపురం భూగర్భ గని మరియు దుర్గా-2 ఓబీ కంపెనీ కి వెళ్లే ప్రధాన రహదారి కి సంబంధించి మార్గమధ్యంలో ఏరియా వర్క్ షాప్ సమీపంలో సింగరేణి రైల్వే అండర్ బ్రిడ్జి నుండి కార్మికులు అధికారులు ఇతరులు కూడా ప్రయాణించాల్సి ఉందనీ వర్షాకాలంలో ఈ రైల్వే అండర్ బ్రిడ్జి నుండి పెద్ద ఎత్తున వరద నీరు ప్రవహించే కారణంగా వాహనాల రాకపోకలకు ఇబ్బంది అయ్యే అవకాశం ఉంది, జూన్ రెండవ తేదీ రాత్రి భారీ వర్షానికి కూడా ద్విచక్ర వాహనదారులు చాలా ఇబ్బంది పడ్డారన్నారు, వర్షం తగ్గిన తర్వాత మార్గమంతా బురద మాయం అవుతుందని మండల పరిధిలోని గిరిజన గ్రామాలైన బుగ్గ ఖమ్మం తోగు, బుడుగుల ప్రజలు కూడా ఈ బ్రిడ్జి కింద నుంచి ప్రయాణిస్తు న్నారన్నారు,ఈ నేపద్యంలో రైల్వే అండర్ బ్రిడ్జి నుండి వరద నీరు మళ్లింపుకు చర్యలు చేపట్టడమా లేక ప్రత్యామ్నాయంగా కొండాపురం సి ఎస్ పి నుండి, అవకాశం ఉంటే కూనవరం రైల్వే గేట్ పక్కనుండి నూతన రోడ్డు నిర్మాణం చేసి ప్రయాణించే విధంగా దారి మళ్లించడమా అనే అంశంపై మణుగూరు ఏరియా సింగరేణి యాజమాన్యం తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నామన్నారు, ఇన్ ఛార్జ్ జిఎం లక్ష్మీపతి గౌడ్ గారు సానుకూలంగా స్పందించారని త్వరలో సమస్య పరిష్కారానికి చర్యలు చేపడుతామని తెలిపారున్నారు ఈ కార్యక్రమంలో ఏ మంగీలాల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన దొడ్డిపట్ల కోటేష్..

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),జూన్ 06, పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం,మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధించిన సందర్భంగా, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురామ రెడ్డి మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు , పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు , ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య తోలి పాటుగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన భద్రాచల మండల ముఖ్య కార్యదర్శి దొడ్డిపట్ల కోటేష్.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఖమ్మం పార్లమెంట్ మరియు మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థుల విజయం కోసం అహర్నిశలు కష్టపడి వారికి భారీ మెజార్టీ తీసుకురావటంలో కష్టపడి పని చేసినటువంటి దొడ్డిపట్ల కోటేశ్ ని సీఎం అభినందించారు.

ఘనంగా పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం

సి కే న్యూస్ (సంపత్) జూన్ 06: ఎరా ఒరేయ్ అంటూ పలకరించుకునే చిన్ననాటి దోస్తులంతా 22 సంవత్సరాల తరువాత ఒకే చోట కలుసుకున్నారు, వారి కలయికకు చందేపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ వేదిక అయింది. యాదాద్రి భువనగిరి భువనగిరి జిల్లా మోటకొండురూ మండలంలోని చందేపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఉన్న త పాటశాలలో 2001-2002 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు పాటశాల ఆవరణలో ఆదివారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. మొదట పరిచయ కార్యక్రమంతో మొదలయిన కార్యక్రమం వారికి విద్య బుద్ధులు నేర్పిన గురువులను సన్మానించుకున్నారు, పాటశాల మొత్తం తిరుగుతూ ఆనాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటు సరదాగా గడిపారు..ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్ నవీన్ రెడ్డి లాలు ఆంజనేయులు జానయ్య విజయ్ విద్యార్థులు నరేష్ బాబు సంజీవ శ్రీను సంతోష్ నవీన్ నరసింహులు అంజిరెడ్డి గణేష్ తిరుమల బాలకృష్ణ సుచరిత రమాదేవి రజని మంజుల అనిత అరుణ స్వరూప మంజుల సావిత్రి కళ్యాణి అనిత ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజల మనిషి చంద్ర రాజేశ్వరరావు జయంతి వేడుకలు..

ఎల్బీనగర్, సి కే న్యూస్ : సిపిఐ పార్టీ హయత్ నగర్ కార్యాలయంలో అమరులు కామ్రేడ్ చంద్ర రాజేశ్వర్ 110వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మండల సహాయ కార్యదర్శి రామావత్ సక్రు నాయక్ మాట్లాడుతూ.. స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు సిపిఐ జాతీయ ప్రధాన కామ్రేడ్ చెంద్ర రాజేశ్వరరావు కి విప్లవ జోహార్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ హయత్ నగర్ మండల సహాయ కార్యదర్శి శ్రీదేవి, శాఖ కార్యదర్శిలు ఎల్. సుజాత, ఆర్. సౌజన్య, రాధా, ఆదిలక్ష్మి, ఉష, ముత్తన్న తదితరులు పాల్గొన్నారు.

రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా క్షేత్రస్థాయిలో అన్ని చర్యలు తీసుకోవాలి...

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి

సి కే న్యూస్ (సంపత్) జూన్ 06: రైతులకు విత్తనాలు, ఎరువులు సకాలంలో అందేలా క్షేత్రస్థాయిలో అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లకు సూచించారు. గురువారం నాడు ఆమె రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గ్రూప్ - 1 పరీక్షల నిర్వహణ, విత్తనాలు, ఎరువుల పంపిణీ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు స్కూల్ డ్రెస్సుల అందజేత కార్యక్రమాలను సమీక్షించారు. రైతులందరికీ విత్తనాలు, ఎరువులు సకాలంలో ప్రతి ఒక్కరికి అందేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలని, నకిలీ విత్తనాలు, ఎరువులను అరికట్టాలని,పోలీసు, వ్యవసాయ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించాలని,కంట్రోల్ రూముల ఏర్పాటుతో నిఘా పటిష్టంగా నిర్వహించాలని సూచించారు. విత్తన డీలర్ల రిజిష్టర్లను తనిఖీ చేయాలని, ప్రతి రోజూ డీలర్ల నుండి రిపోర్టులు పరిశీలించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభం సందర్భంగా సందర్భంగా జూన్ 11 లోగా విద్యార్థులకు అందించే డ్రెస్సులను సిద్ధం చేసుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టరు హనుమంత్ కే. జెండగే విత్తనాలు, ఎరువుల గురించి వివరిస్తూ....జిల్లాలో ఇప్పటి వరకు 78,345 పత్తి విత్తనాల ప్యాకెట్స్ అమ్మడం జరిగిందని, ఇంకా 66,858 పత్తి విత్తనాల ప్యాకెట్స్ అందుబాటులో వున్నాయని, అలాగే ఎరువులకు సంబంధించి 14,117 మెటిక్ టన్నుల యూరియా, 829 మెటిక్ టన్నుల డిఎపి,4160 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 375 మెటిక్ టన్నుల పొటాష్, 186 మెట్రిక్ టన్నుల సూపర్ఫాస్ఫేట్ ఎరువులు అందుబాటులో ఉన్నాయని, రైతులకు విత్తనాలు, ఎరువుల పంపిణీకి సంబంధించి క్షేత్రస్థాయిలో అని చర్యలు తీసుకున్నట్లు వివరించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె. నారాయణరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, జిల్లా పంచాయితీ అధికారి సునంద, మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి గడ్డ కాంగ్రెస్ అడ్డ

భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెలిమినేటి సురేష్..

సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 6. పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గారిని రెండు లక్షల 25 వేల మెజార్టీతో గెలిపించిన భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ... భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ అన్న గెలుపును తన భుజాల మీద వేసుకున్న టువంటి భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి మరియు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గారికి కాంగ్రెస్ పార్టీ నాయకులకు ముఖ్యంగా యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు నాయకులకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది..2024 పార్లమెంట్ ఎన్నికల కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ను రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి గారి ఆదేశానుసారం భువనగిరి పార్లమెంట్ పరిధిలోని ప్రతి నియోజకవర్గంలో బూత్ స్థాయిలో గడపగడపకు తిరిగి ప్రచారం చేసినటువంటి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులకు, జిల్లా కమిటీ సభ్యులకు అసెంబ్లీ అధ్యక్షులకు, అసెంబ్లీ కమిటీ సభ్యులకు, మండల అధ్యక్షులకు, కార్యకర్తలకు... ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.. రాబోయే రోజుల్లో మన ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో భువనగిరి పార్లమెంట్ అభివృద్ధి జరుగుతుందని ఈ ప్రజా ప్రభుత్వ పాలనలో పేదలకు బడుగు బలహీన వర్గాలకు అందరికీ సంక్షేమ పథకాలను అందుతాయని విద్యార్థులకు నిరుద్యోగులకు రైతులకు మహిళల అభివృద్ధి ధ్యేయంగా ఈ ప్రభుత్వ నడుస్తుందని తెలియజేశారు..

అనునిత్యం ప్రజలకు అందుబాటులో కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి..

ఎల్బీనగర్, సి కే న్యూస్ గురువారం సాయంత్రం కురిసిన భారీ వర్షం కారణంగా హయత్ నగర్ డివిజన్ లోని హై కోర్ట్ కాలనీలోని పలు విధుల్లో రోడ్ల పై నీరు నిలిచి బురదగా మారి కాలనీ వాసులకి, వాహనదారులకి ప్రమాదకరంగా మారుతుందని సమాచారం రావడం స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి వెంటనే సమందిత ఇంజనీరింగ్ అధికారులతో కలసి వర్షంలోను హై కోర్ట్ కాలనీ వెళ్లి మ్యాన్ సూన్ టిమ్ సహాయంతో రోడ్ల పై వర్షపు నీరు నిలవకుండా లోతట్టు ప్రాంతాలకు వెళ్లే విధంగా ఏర్పాట్లు చైయడం జరిగింది. అదేవిధంగా కార్పొరేటర్ డివిజన్ లోని చాలా కాలనిలలో వర్షాలు పడిన ప్రతిసారి కాలనీ రోడ్ల పై వర్షపు నీరు నిలవడం జరుగుతుంది అని అధికారులకు వారు వివరించారు. ఈ సహాయక చర్యల్లో ఎస్.సి అశోక్ రెడ్డి, ఇఇ రమేష్, వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బూర్గంపాడు గ్రామంలో బడిబాట కార్యక్రమం.

డోర్నకల్ సి కే న్యూస్ : చిన్నారులను బడిబాట కార్యక్రమం పట్టించేదుకు అంగన్వాడీ టీచర్ హైమావతి ఆధ్వర్యంలో డోర్నకల్ మండలం బుర్గంపాడు గ్రామంలో గురువారం బడి బాట కార్యక్రమం మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లలు అంగన్వాడీ సెంటర్లో చేర్పించాలని కోరుతూ ఇంటింటికి తిరిగి తల్లిదండ్రుల్లో చైతన్యం కల్పించేందుకు ప్రయత్నించునున్నారు బాలబాలికలు మూడు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లల అంగన్వాడి సెంటర్లో ఆరు సంవత్సరాలు దాటితే ప్రభుత్వ పాఠశాలలో పంపించాలని కోరారు కార్యక్రమంలో హెడ్మాస్టర్ వెంకటరమణ, ఉపాధ్యాయుల కిషన్, గ్రామ కార్యదర్శి రామకృష్ణ, ఆశ వర్కర్ సులోచన, దీపిక పద్మ పిల్లలు తల్లితండ్రులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రంగాకిరణ్ ఆధ్వర్యంలో కొత్తగూడెంలో బిజెపి విజయోత్సవ ర్యాలీ

కొత్తగూడెం సి కే న్యూస్ : భద్రాద్రి కొత్తగూడెం బిజెపి జిల్లా అధ్యక్షుడు కె.వి రంగా కిరణ్ ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పార్టీ కార్యాలయం నుంచి ర్యాలీని ఆనందోత్సవంతో టపాసులు కాలుస్తూ పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాలను సమర్పించి, విద్యానగర్ మీది నుంచి బస్టాండ్ అమరవీరుల స్థూపనికి పూలమాల వేసి ,సూపర్ బజార్ ,రైల్వే స్టేషన్ మీదుగా లక్ష్మీదేవిపల్లి పాలకేంద్రం దాకా బైక్ ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు కె.వి రంగ కిరణ్ మాట్లాడుతూ భారతదేశ ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ముచ్చటగా మూడోసారి ఈనెల 9వ తేదీన సాయంత్రం 6 గంటలకు దేశ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయుచున్న సందర్భంగా విజయోత్సవ బైక్ ర్యాలీని నిర్వహించమని,దేశ ప్రజలు నరేంద్ర మోదీ నాయకత్వాన్ని కోరుకుందని అన్నారు .మోదీ అయితెనే మన దేశాన్ని ప్రపంచం లో అగ్రదేశం గా నిలబెట్టే సత్తా ఉన్న గొప్ప నాయకుడు అని అభివృద్ధి సంక్షేమం అంటే మోడీ అని ఈ దేశ ప్రజలు సురక్షంగా సుఖంగా ఉండాలనే మరొక సారి మోడీ సర్కార్ ను ఎన్నుకున్నారు అని , ఇక రానున్న రోజుల్లో భారత దేశం ఒక గొప్ప ఆర్థిక అభివృద్ధి దేశంగా మారుతుందని అన్నారు ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు,కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు గొడుగు శ్రీధర్,చుంచుపల్లి మండల అధ్యక్షులు రాయుడు నాగేశ్వరావు,సుజాత నగర్ మండల అధ్యక్షులు భూక్యా రాజేష్ ,యువమోర్చ జిల్లా అధ్యక్షులు కొమ్ము వంశీ ,మైనారిటీ మోర్చ అధ్యక్షులు ఎండి సలీమ్ , విద్యాసాగర్ ,గాంధీ ,కిరణ్,సాంబ గౌడ్,వేణు ,రవిచంద్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసేందుకు ఐపీఎస్ ల ప్రయత్నం.. అడ్డుకున్న పోలీసులు

కారులో వచ్చిన సీఐడీ చీఫ్ సంజయ్.. కరకట్ట వద్దే ఆపేసిన సిబ్బంది

ఉదయం చంద్రబాబు నివాసానికి పీఎస్ఆర్.. తిప్పిపంపిన సెక్యూరిటీ

ఫోన్ లో అపాయింట్ మెంట్ కోరిన కొల్లి రఘురామిరెడ్డికి చుక్కెదురు

ఆంధ్రప్రదేశ్ కి కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసేందుకు పార్టీ నేతలు, అధికారులు ఆయన నివాసానికి క్యూ కడుతున్న విషయం తెలిసిందే. అయితే, గురువారం మాత్రం పలువురు ఐపీఎస్ అధికారులను చంద్రబాబు సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. అనుమతిలేదంటూ గేటు వద్ద నుంచే తిప్పి పంపారు. ఇందులో సీఐడీ చీఫ్ సంజయ్, ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు, సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ కొల్లి రఘురామిరెడ్డి ఉన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడ్డాక సెలవు పెట్టి విదేశాలకు వెళ్లేందుకు ప్రయత్నించిన సీఐడీ చీఫ్ సంజయ్ గురువారం చంద్రబాబు నివాసానికి వచ్చారు. కరకట్ట గేటు వద్ద ఆపిన సెక్యూరిటీ సిబ్బందికి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసేందుకు వచ్చినట్లు చెప్పగా.. ఉన్నతాధికారులకు వారు సమాచారం అందించారు. అయితే, సంజయ్ ను కలిసేందుకు అనుమతి లేదని జవాబు రావడంతో సెక్యూరిటీ సిబ్బంది వెనక్కి పంపారు. గురువారం ఉదయం ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ పీఎస్ఆర్ ఆంజనేయులు కూడా ఉండవల్లిలోని చంద్రబాబు నివాసం వద్దకు చేరుకున్నారు. ఆయనను కూడా అడ్డుకున్న సిబ్బంది.. చంద్రబాబును కలిసేందుకు అనుమతి లేదని చెప్పారు. దీంతో చేసేదేంలేక పీఎస్ఆర్ వెనక్కి వెళ్లిపోయారు. సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ కొల్లి రఘురామిరెడ్డి ఫోన్ లో చంద్రబాబు అపాయింట్ మెంట్ కోరారు. అధికారులు ఆయన విజ్ఞప్తిని తిరస్కరించారు. దీంతో కాబోయే సీఎంను కలుసుకోవడానికి కొల్లి రఘురామిరెడ్డి చేసిన ప్రయత్నం విఫలమైంది. కాగా, ఈ ముగ్గురు సీనియర్ అధికారులపై అసెంబ్లీ ఎన్నికల సమయంలో తీవ్ర ఆరోపణలు రావడం గమనార్హం. వైసీపీకి అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణలతో వీరిపై ఎన్నికల సంఘం వేటు వేసింది. ప్రాధాన్య పోస్టుల నుంచి తప్పించి, ఇతర శాఖలకు పంపించింది. అనధికారికంగా వైసీపీ కోసం పనిచేశారనే ఆరోపణలతో పీఎస్ఆర్ పై ఎన్నికల సంఘం వేటు వేసింది. ఇక నంద్యాలలో చంద్రబాబును అరెస్టు చేసే సమయంలో కొల్లి రఘురామిరెడ్డి కీలకంగా వ్యవహరించిన సంగతి తెలిసిందే.

టీటీడీ చైర్మన్ పదవి ఇస్తారనే ప్రచారంపై స్పందించిన నాగబాబు

ఏపీలో కూటమి గెలుపులో కీలక పాత్ర పోషించిన పవన్ కల్యాణ్ సోదరుడు నాగబాబు సీటును కూడా త్యాగం చేసిన జనసేనాని

దీంతో నాగబాబుకు టీటీడీ చైర్మన్ పదవి ఇస్తారని ప్రచారం

తప్పుడు వార్తలు విశ్వసించవద్దని నాగబాబు విజ్ఞప్తి

జనసేన అధినేత పవన్ కల్యాణ్ రెండో అన్నయ్య, మెగా బ్రదర్ నాగబాబుకు టీటీడీ చైర్మన్ పదవి ఇస్తారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ ప్రచారంపై స్వయంగా నాగబాబు స్పందించారు. తనకు టీటీడీ చైర్మన్ పదవి ఇస్తారనే ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. 'ఎలాంటి తప్పుడు వార్తలను నమ్మవద్దు. పార్టీ అధికారిక ఎక్స్ హ్యాండిల్ లేదా నా అధికారిక సోషల్ మీడియా ఖాతా నుంచి వచ్చిన సమాచారాన్ని మాత్రమే విశ్వసించండి. దయచేసి తప్పుడు వార్తలను విశ్వసించవద్దు లేదా ప్రచారం చేయవద్దు.' అని నాగబాబు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. ఏపీలో కూటమి విజయంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ కీలక పాత్ర పోషించారు. వైసీపీ వ్యతిరేక ఓట్లు చీలకూడదన్న ఉద్దేశ్యంతో పవన్ కల్యాణ్ చాలా సీట్లను త్యాగం చేశారు. సోదరుడు నాగబాబు పోటీ చేద్దామనుకున్న ఎంపీ స్థానాన్ని కూడా వదిలేశారు. ఈ నేపథ్యంలో జనసేనాని విజ్ఞప్తి మేరకు టీటీడీ పదవిని నాగబాబుకే చంద్రబాబు ఇస్తారనే ప్రచారం సాగుతోంది. అయితే ఈ ప్రచారాన్ని నాగబాబు ఖండించారు.

'మా' నుంచి నటి హేమను సస్పెండ్ చేస్తున్నాం: మంచు విష్ణు

పోలీసుల నివేదికలో హేమ డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ

అందుకే హేమను సస్పెండ్ చేస్తున్నట్లు మంచు విష్ణు వెల్లడి

క్లీన్ చిట్ వచ్చే వరకు సస్పెన్షన్ కొనసాగుతుందని స్పష్టీకరణ

బెంగళూరు రేవ్ పార్టీ కేసులో అరెస్టైన సినీ నటి హేమను 'మా' సస్పెండ్ చేసింది. పోలీసుల నివేదికలో హేమ డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ కావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు తెలిపారు. హేమను సస్పెండ్ చేసే అంశంపై నిన్న సుదీర్ఘంగా చర్చించారు. ఈరోజు ఆమెను సస్పెండ్ చేస్తున్నట్లు విష్ణు ప్రకటించారు. ఈ మేరకు 'మా' సభ్యులకు సమాచారం అందించారు. డ్రగ్స్ కేసుపై వివరణ ఇవ్వాలని హేమకు నోటీసు ఇచ్చినా ఆమె స్పందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. హేమకు పోలీసులు క్లీన్ చిట్ ఇచ్చే వరకు ఈ సస్పెన్షన్ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

హేమ ప్రాథమిక సభ్యత్వం రద్దు

బెంగళూరు రేవ్ పార్టీలో హేమ పాల్గొన్నారని 'మా' సెక్రటరీ రఘుబాబు తెలిపారు. డ్రగ్ టెస్టులో పాజిటివ్ వచ్చిందన్నారు. అందుకే చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. మా అసోసియేషన్ నుంచి హేమ ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేసినట్లు చెప్పారు. విచారణ పూర్తయ్యే వరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందన్నారు. ఎగ్జిక్యూటివ్ కమిటీ నుంచి తదుపరి నోటీసు వచ్చే వరకు సభ్యత్వాన్ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.

ఏపీలో కీలక పరిణామం... సెలవుపై వెళ్లిన సీఎస్ జవహర్ రెడ్డి

కొత్త సీఎస్‌ను నియమించే అవకాశం

సెలవుపై వెళ్లిన ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రావత్

అనారోగ్య కారణాలతో సెలవు పెట్టినట్లు వెల్లడి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డిని సెలవుపై వెళ్లాల్సిందిగా సాధారణ పరిపాలన శాఖ గురువారం ఆదేశించింది. దీంతో ఆయన సెలవుపై వెళ్లారు. ఈ నెలాఖరున ఆయన పదవీ విరమణ చేయనున్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏపీలో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. సాయంత్రం కొత్త సీఎస్‌ను నియమించే అవకాశం ఉంది. ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రావత్ కూడా సెలవుపై వెళ్లారు. అనారోగ్య కారణాలతో సెలవు పెట్టినట్లు ఆయన పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పలువురు సలహాదారులు రాజీనామాలు చేశారు. అయితే ఇప్పటి వరకు రాజీనామా చేయని ప్రభుత్వ సలహాదారులను తక్షణమే తొలగించాల్సిందిగా ఆదేశాలు జారీ అయ్యాయి. వైసీపీ ఓటమి అనంతరం ఏపీ అదనపు అడ్వోకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి రాజీనామా చేశారు. రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ యర్రంరెడ్డి నాగిరెడ్డి, అదనపు పీపీ దుష్యంత్ రెడ్డిలు కూడా రాజీనామాలు సమర్పించారు. ప్రభుత్వసలహాదారు పదవికి సజ్జల రామకృష్ణారెడ్డి ఇప్పటికే రాజీనామా చేశారు.

కంగనా రనౌత్‌ని చెంపదెబ్బ కొట్టిన సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్!

చండీగఢ్ విమానాశ్రయంలో ఘటన

సీఐఎస్ఎఫ్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన బీజేపీ ఎంపీ

ఘటనపై విచారణ జరుపుతున్న అధికారులు

హిమాచల్‌ప్రదేశ్‌లోని మండీ లోక్‌సభ స్థానం నుంచి ఎంపీగా గెలుపొందిన బాలీవుడ్ నటి కంగనా రనౌత్‌ని సీఐఎస్ఎఫ్ మహిళా కానిస్టేబుల్ ఒకరు చెంపదెబ్బ కొట్టినట్టుగా తెలుస్తోంది. చండీగడ్ ఎయిర్‌పోర్ట్‌లో గురువారం ఈ ఘటన జరిగింది. ఢిల్లీ వెళ్లాల్సిన విమానం కోసం కంగనా వేచిచూస్తున్న సమయంలో జరిగినట్టుగా సమాచారం. రైతు చట్టాలకు వ్యతిరేకంగా 15 నెలల పాటు కొనసాగిన ఉద్యమాన్ని, రైతులను అగౌరవ పరిచారంటూ కుల్విందర్ కౌర్ అనే సీఐఎస్ఎఫ్ మహిళా కానిస్టేబుల్ కంగనాతో తీవ్ర వాగ్వాదానికి దిగిందని, ఆ ఆవేశంలో ఆమె చెంపపై కొట్టినట్టు తెలుస్తోంది.

ఈ అనూహ్య పరిణామంతో షాక్‌కు గురైన కంగనా అక్కడి నుంచి ఢిల్లీ వెళ్లాక సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్ నీనా సింగ్‌కు ఫిర్యాదు చేశారు. ఘటనకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. చండీగడ్ ఎయిర్‌పోర్టులోని నిషేధిత ప్రదేశంలో ఉన్న సమయంలో తనపై కానిస్టేబుల్ చేయి చేసుకున్నట్టు కంగనా ఆరోపించారు. దీంతో నిందిత కానిస్టేబుల్‌ను కమాండింగ్ ఆఫీసర్ గదిలో విచారిస్తున్నట్టుగా తెలుస్తోంది. చండీగడ్ విమానాశ్రయంలో ఘటన జరిగిన ప్రదేశంలోని సీసీ ఫుటేజీలను కూడా అధికారులు పరిశీలిస్తున్నట్టు సీఐఎస్ఎఫ్ వర్గాలు తెలిపాయి.

రాష్ట్రానికి అనేక అంశాల్లో కేంద్రం మద్దతు అవసరం: టీడీపీ ఎంపీలు

తెలుగు ప్రజల్లో ఉన్న కసి భారీ విజయానికి కారణమని వ్యాఖ్య

ఎన్నికలకు ముందు నుంచి ఎన్డీయే కూటమితో ప్రయాణిస్తున్నామన్న ఎంపీలు

ఎన్డీయే కూటమికే సంపూర్ణ మద్దతు ఉంటుందని స్పష్టీకరణ

నరేంద్ర మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్‌ల కృషి వల్లే ఏపీలో ఎన్డీయే కూటమికి భారీ విజయం దక్కిందని తెలుగుదేశం పార్టీ ఎంపీలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ సమావేశం జరిగింది. భేటీ అనంతరం టీడీపీ నుంచి గెలిచిన ఎంపీలు మాట్లాడుతూ... తెలుగు ప్రజల్లో ఉన్న కసి తమ కూటమి భారీ విజయానికి కారణమైందన్నారు. ఎన్నికలకు ముందు నుంచి ఎన్డీయే కూటమితో ప్రయాణిస్తున్నామని తెలిపారు. ఎన్డీయే కూటమికే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అనేక అంశాల్లో కేంద్రం మద్దతు కావాలన్నారు.

ఆఫ్ఘనిస్థాన్ అదుర్స్.. టూర్ వీడియో పంచుకున్న అమెరికా వ్లాగర్

తాలిబాన్ల చెరలో ఉన్న దేశంలో నిర్భయంగా పర్యటన

ప్రఖ్యాత పర్యాటక ప్రాంతాల సందర్శన

అక్కడి సంస్కృతి, సంప్రదాయాలను చూసి అచ్చెరువొందిన ఎలీ స్నైడర్

ఆఫ్ఘనిస్థాన్ పేరు చెబితే తాలిబాన్ల అరాచకాలు గుర్తొచ్చి చాలా మంది భయపడతారు. అలాంటిది ఆ దేశంలో ఒక విదేశీయుడు.. అందులోనూ అమెరికన్ పర్యటించడం అంటే సాహసమే అవుతుంది. అమెరికాకు చెందిన ఎలీ స్నైడర్ అనే ట్రావెల్ వ్లాగర్ ఆ సాహసాన్ని చేసి చూపించాడు. భద్రతా ముప్పు ఉంటుందన్న హెచ్చరికలను బేఖాతరుచేస్తూ ఆఫ్ఘన్ లో పర్యటించాడు. అక్కడి ప్రజల సంస్కృతి, సంప్రదాయాలతోపాటు ప్రజల ఆహార అలవాట్లు, పద్ధతులు, నిబంధనల గురించి నెటిజన్లకు వివరిస్తూ రెండు వీడియోలు పంచుకున్నాడు. ఎతన వీడియో సిరీస్ ఆరో ఎపిసోడ్ లో భాగంగా ఆఫ్ఘన్ లోని మూడో అతిపెద్ద నగరమైన మజర్ ఏ షరీఫ్ లో చేపట్టిన టూర్ విశేషాలను వెల్లడించాడు. ఇందుకోసం ఒక ప్రైవేటు ట్యాక్సీ మాట్లాడుకున్నట్లు చెప్పాడు. ఆ వీడియోలో చేతిలో తుపాకులు పట్టుకున్న తాలిబన్లతో కలిసి స్నైడర్ ఆఫ్ఘన్ వీధుల్లో కారులో వెళ్లడం కనిపించింది. తొమ్మిదో శతాబ్దంలో నిర్మించిన తొమ్మిది మినార్ల హాజీ పియాదా మసీదును, దాని నిర్మాణ శైలిని చూసి మంత్రముగ్ధుడయ్యాడు. బాల్క్ ప్రావిన్సులో పర్యటిస్తూ కాసేపు సరదాగా ఉయ్యాల ఊగాడు. అలాగే ఒకరి ఇంట్లో కాబూలీ పులావు, ఇతర వంటకాలను సంప్రదాయ పద్ధతిలో నేలపై కూర్చొని తిన్నట్లు ఆ వీడియోలో చెప్పుకొచ్చాడు. అయితే మహిళలు, చిన్నారులు మాత్రం నేటికీ కఠిన నిబంధనల చట్రంలో జీవిస్తుండటం ఎంతో బాధించిందని పేర్కొన్నాడు. అతని పర్యటన ఆసాంతం తాలిబాన్లు తోడుగా వెంట వచ్చారు. ఈ వీడియో నెటిజన్లను బాగా ఆకట్టుకుంది.

చిరంజీవి ఇంటికి 'తమ్ముడు'... 'అన్నయ్య'కు పాదాభివందనం చేసిన పవన్ కల్యాణ్..

ఎన్డీయే సమావేశంలో పాల్గొని హైదరాబాద్ వచ్చిన పవన్ కల్యాణ్

చిరంజీవి నివాసానికి వెళ్లిన జనసేనాని

పూలవర్షంతో స్వాగతం పలికిన కుటుంబ సభ్యులు

జనసేనానిని ఆలింగనం చేసుకున్న రామ్ చరణ్, సురేఖ, వరుణ్ తేజ్

తమ్ముడిని ఆప్యాయంగా కౌగిలించుకున్న చిరు

తల్లి, వదినలకు కూడా పాదాభివందనం చేసిన పవన్

జనసేన అధినేత పవన్ కల్యాణ్ తన అన్నయ్య చిరంజీవిని కలిశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ఘన విజయం తర్వాత ఢిల్లీలో ఎన్డీయే కూటమి సమావేశానికి హాజరయ్యారు. అక్కడి నుంచి హైదరాబాద్ వచ్చిన జనసేనాని గురువారం మధ్యాహ్నం అన్నయ్య చిరంజీవి ఇంటికి వెళ్లారు. ఈ విజయోత్సవంలో పాల్గొనేందుకు చిరంజీవి కుటుంబ సభ్యులు అందరూ ఆయన నివాసానికి చేరుకున్నారు.

చిరంజీవికి పాదాభివందనం చేసిన జనసేనాని

పవన్ కల్యాణ్ కు పూల వర్షంతో కుటుంబ సభ్యులు స్వాగతం పలికారు. రామ్ చరణ్, వరుణ్ తేజ్, వదిన సురేఖ తదితరులు ఆయనను ఆలింగనం చేసుకున్నారు. పవన్ కల్యాణ్ దంపతులకు తల్లి, వదిన హారతితో స్వాగతం పలికారు. జనసేనాని ఇంట్లోకి వెళ్లీ వెళ్లగానే తన అన్నయ్య చిరంజీవికు పాదాభివందనం చేశారు. తమ్ముడిని అప్యాయంగా పైకి లేపిన చిరంజీవి ఆలింగనం చేసుకున్నారు. ఈ సమయంలో నాగబాబు భావోద్వేగానికి గురయ్యారు. ఆ సమయంలో అక్కడున్న వారంతా ఒకింత భావోద్వేగంతో కూడిన ఆనందంతో నిండిపోయారు. 'డియర్ కల్యాణ్ బాబు' అంటూ కేక్‌ను కట్ చేశారు. పవన్ కల్యాణ్ ఆ తర్వాత తన తల్లి, వదిన పాదాలకు కూడా నమస్కరించారు.

CK చంద్రకాంత్ NEWS తెలుగు దినపత్రిక

కొత్త ప్రభుత్వం ముందున్న సవాళ్లు

ప్రచండ వేసవి, ఆ పై ఎన్నికల వేడి... ఆసేతు హిమాచలం సమస్త ఓటర్లకు ఎన్నడూ లేనిరీతిలో ఉక్కపోత కల్పించాయి. కేంద్రంలో తదుపరి ప్రభుత్వాన్ని ఏ పార్టీ / కూటమి ఏర్పాటు చేసినప్పటికీ వివిధ సమస్యలను (ఎన్నికల ప్రచారం వాటిని ప్రజల దృష్టి నుంచి నెట్టివేసింది మరి) ఎదుర్కోవలసి వుంటుంది. మన దేశ పాలన అనేక లోపాలు, లొసుగులతో భ్రష్ట స్థితిలో ఉన్నది. అన్నిటా అసమగ్రతలు. కళంకాలూ తక్కువేమీ కాదు. ఈ సమస్యలను దీక్షా దక్షతలతో పరిష్కరించని పక్షంలో మన రిపబ్లిక్ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది.

మొదటి లోపం అవినీతిమయమైన పార్టీ వ్యవస్థ. రాజకీయ పార్టీలలో అంతర్గత ప్రజాస్వామ్యముండాలి. నాయకులను స్వేచ్ఛగా ఎన్నుకోవాలి. ఎన్నికైన నేతలు తమ సహచరులకు జవాబుదారీగా ఉండాలి. మరి భారతీయ రాజకీయాలు ఈ సమున్నత ప్రమాణాలకు యోజనాల దూరంలో లేవూ? మన రాజకీయ పక్షాలు వ్యక్తి ఆరాధనకు నెలవులుగా ఉన్నాయి. లేదంటే కుటుంబ సంస్థలుగా మారిపోయాయి. మొదటి రకం పార్టీలకు ప్రథమ ఉదాహరణ భారతీయ జనతా పార్టీ. ఒక దశాబ్ద కాలంగా పార్టీ యంత్రాంగమంతా %-% ప్రభుత్వంలోని అనేక విభాగాలు కూడా... నరేంద్ర మోదీని ఒక మహా నాయకుడుగా చూపేందుకు శతవిధాల పాటుపడుతున్నాయి. మోదీ మహాశయుడు దైవాంశ సంభూతుడని, దైవతుల్యుడని ప్రచారం చేస్తున్నాయి. దేశ పౌరులు అందరూ ఆయన్ని ఆరాధించాలని ఒత్తిడి చేస్తున్నాయి. మోదీని నిరాక్షేపణీయంగా అనుసరించాలని ప్రేరేపిస్తున్నాయి. కాగా వివిధ రాష్ట్రాలలో ప్రభుత్వాధినేతలుగా ఉన్న పలువురు నాయకులు కూడా ఇటువంటి వ్యక్తి పూజకు కేంద్రంగా ఉన్నారు. బెంగాల్‌లో మమతా బెనర్జీ, కేరళలో పినరాయి విజయన్, ఢిల్లీలో అరవింద్ కేజ్రీవాల్, ఆంధ్రాలో జగన్‌మోహన్ రెడ్డి, ఒడిషాలో నవీన్ పట్నాయక్‌లు తమ మాటే వేదవాక్కుగా వ్యవహరిస్తున్నారు.

కుటుంబ జమీగా మారిపోయిన పార్టీలు ప్రజాస్వామిక సంస్థలుగా చెలామణికావడం మరింత భయంకరమైన వాస్తవం. ఇందుకు తొలుత భారత జాతీయ కాంగ్రెస్‌నే వేలెత్తి చూపాలి. కాకపోతే దశాబ్దాలుగా పార్టీకి సేవలు అందిస్తున్న వారిని పక్కన పెట్టి ప్రియాంక గాంధీని రాత్రికి రాత్రే ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా చేయడమేమిటి? గాంధీలను అనుసరించే ఇతర నాయకులూ వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేను చూడండి. తాను ఒకప్పుడు ప్రాతినిధ్యం వహించిన గుల్బర్గా నియోజకవర్గం నుంచి ఈ సారి సొంత అల్లుడిని నిలబెట్టారు. ఖర్గే కుమారుడు ఇప్పటికే కర్ణాటక మంత్రివర్గంలో సభ్యుడుగా ఉన్నారు. ఇదే విధంగా బిహార్‌లో రాష్ట్రీయ జనతాదళ్, ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాది పార్టీ, తమిళనాడులో డీఎంకే అధినేతలు రాజకీయ పెత్తందారులుగా వ్యవహరిస్తున్నారు. పార్టీపై తమ కుటుంబ పెత్తనం శాశ్వతంగా సాగేందుకు వారు సంకల్పించుకున్నారని మరి చెప్పనవసరం లేదు.

సరైన కారణాలు లేకుండా పౌరులను అరెస్ట్ చేసి, ఎలాంటి విచారణ లేకుండా వారిని సంవత్సరాల తరబడి జైళ్లలో నిర్బంధించడానికి వీలు కల్పిస్తున్న వివిధ చట్టాల మూలంగా భారత ప్రజాస్వామ్య ప్రమాణాలు మరింతగా దిగజారిపోతున్నాయి. రాజకీయ ప్రత్యర్థులను, ఆ మాటకొస్తే భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేస్తున్న వారినందరినీ బెదిరించేందుకు, మౌనం పాటించేలా చేసేందుకు ఈ చట్టాలను ఉపయోగిస్తున్నారు. పాలకులు చట్టాలను దుర్వినియోగపరచడంలో న్యాయస్థానాలు సైతం భాగస్వాములు అవుతున్నాయి. బెయిల్ మంజూరు చేయడంలో న్యాయమూర్తులు గర్హనీయమైన మందకొడితనంతో వ్యవహరిస్తున్నారు. నాగరిక సమాజాలలో ఉండకూడని ఊపా లాంటి చట్టాలు అమల్లో ఉండేందుకు సైతం వారు అనుమతించడం విస్మయం కలిగిస్తోంది.

ఇవీ మన రాజకీయ, పాలనా వ్యవస్థలలోని లోపాలు, లొసుగులు. అయితే ప్రపంచ అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ, ప్రజాస్వామ్యాల మాతృమూర్తి మొదలైన శబ్దాడంబరంతో కూడుకున్న పాలకుల ప్రచార హోరులో అవి కన్పించడంలేదు, విన్పించడంలేదు. 'ప్రపంచపు అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ' అనే ఘనత పాలకుల అనేక పాపాలను మరుగు పరుస్తోంది. ఆర్థిక సంస్కరణలు పేదరికాన్ని తగ్గించిన మాట వాస్తవమే అయినా అవి అసమానతలను విపరీతంగా పెంచాయి. జాతీయ ఆదాయం పెరుగుతున్నప్పటికీ అందుకు అనుగుణంగా ఉద్యోగాలు పెరగడంలేదు. కోటీశ్వరులను ఉత్పత్తి చేయడంలో ప్రపంచ అగ్రగామిగా ఉన్న భారత్‌లో విద్యావంతుల నిరుద్యోగిత కూడా చాలా హెచ్చుస్థాయిలో ఉన్నది. కార్మిక శ్రేణులలో మహిళల సంఖ్య ఇప్పటికీ చాలా తక్కువగా ఉండడం దేశానికి నిజంగా సిగ్గుచేటు. భారతదేశ ఆర్థికాభివృద్ధి చరిత్ర మిశ్రమమైనది. వర్తమాన భారత పర్యావరణ ఇతిహాసం విధ్వంసకరమైనది. భారత్ ఆర్థికోన్నతికి అద్దంగా ఉన్న బెంగళూరులో నీటి సంక్షోభం, న్యూఢిల్లీలో వాయు కాలుష్యం మన జీవితాలను నియంత్రించే జీవ భౌతిక వాస్తవాలను ఎంతగా నిర్లక్ష్యం చేస్తున్నమనడానికి ప్రత్యక్ష నిదర్శనాలు.భారత్ పర్యావరణ ఆరోగ్యం దుర్బలమవుతోంది. మనం విషపూరిత గాలిని పీలుస్తున్నాం. భూగర్భ జలాలు తరగి పోతున్నాయి. నదులలో నీటి మట్టాలు అడుగంటుతున్నాయి. నేలలు కలుషితమయిపోతున్నాయి. జీవవైవిధ్యం వేగంగా అంతరించిపోతున్నది. ఇవన్నీ కోట్లాది భారతీయుల ఆరోగ్యానికి, ఎనలేని హాని చేస్తున్నాయి. వారి జీవనాధారాలకు అపాయం కలిగిస్తున్నాయి. ఈ పరిణామాలు మన భవిష్యత్తు విషయమై ఆందోళనకర ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. వనరుల సాంద్ర, పెట్టుబడి సాంద్ర పారిశ్రామికీకరణ నమూనా సుస్థిరాభివృద్ధికి దోహదం చేసేది కాదని స్పష్టమయింది. ఈ సందర్భంగా నేను ఒక విషయాన్ని స్పష్టం చేయదలిచాను. భారతదేశ పర్యావరణ సంక్షోభం వాతావరణ మార్పుతో ప్రమేయం లేకుండా సంభవిస్తోంది. ఇదొక కఠోర వాస్తవం. వాతావరణ మార్పు పర్యావరణ సంక్షోభాన్ని విషమింపచేస్తుందనడంలో సందేహం లేదు. అయితే వాతావరణ మార్పు అనే సమస్య లేనప్పటికీ పర్యావరణ భద్రత, సమతుల్యత విషయమై మనం అనేక సవాళ్లు, సమస్యలను ఎదుర్కోవలిసి ఉన్నది. అవన్నీ మన స్వయంకృతాలే అన్నది విస్మరించకూడని వాస్తవం.పార్టీ వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోవడం, భారత రాజ్య వ్యవస్థ అప్రజాస్వామిక స్వభావం, లోపభూయిష్టమైన ఆర్థికాభివృద్ధి నమూనా, మన అస్తిత్వ ప్రాకృతిక ప్రాతిపదికల విధ్వంసం... ఈ సమస్యల మూలాలు మన రిపబ్లిక్ నిర్మాణ వ్యవస్థల్లో ఉన్నాయి. వాటికి ప్రధాన బాధ్యత దశాబ్దాల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీదే. అయితే 2014లో నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తరువాత అవి మరింతగా విషమించాయి. పర్యవసానంగా దేశ పురోగతి బాగా కుంటువడింది. మతతత్వ సమస్యనే చూడండి. అదేమీ కొత్త విపత్తు కాదు. పాకిస్థాన్ ఆవిర్భవించిన నాటి నుంచీ, భారత్‌లోనే ఉండిపోయిన ముస్లింల పరిస్థితి అభద్రతలో పడిందని చెప్పడం చాలా తక్కువగా చెప్పడమే అవుతుంది. పాకిస్థాన్ తన మైనారిటీ వర్గాల పట్ల ఏ విధంగా వ్యవహరించినప్పటికీ భారత్‌లోని ముస్లింలకు హిందువులతో పాటు సమాన పౌరసత్వ హక్కులు ఉంటాయని భారతీయ ముస్లింలకు భరోసా కల్పించేందుకు జవహర్‌లాల్ నెహ్రూ చాలా కష్టపడ్డారు. అయినప్పటికీ దేశ విభజన కష్ట నష్టాలను ముస్లింలే భరించవలసివచ్చింది. తోటి భారతీయులు వారిని తరచు అనుమానంతోనూ, శత్రుభావంతోను చూశారు. రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రిత్వ కాలంలో హిందువులు%-%ముస్లింల మధ్య సంబంధాలు క్షీణించాయి. హిందూ, ముస్లిం తీవ్రవాదులు ఇరువురినీ సంతృప్తిపరచడానికి రాజీవ్ ప్రభుత్వం వ్యవహరించిన తీరుతెన్నుల కారణంగానే మతతత్వ సమస్య మరింత తీవ్రమయింది.నేను ప్రస్తావించదలుచుకున్న చివరి సమస్య కేంద్ర ప్రభుత్వం %-% రాష్ట్రాల మధ్య సంబంధాలు. 1959లో కేరళలో కమ్యూనిస్టు పార్టీ ప్రభుత్వాన్ని నెహ్రూ బర్తరఫ్ చేయడం గురించి బీజేపీ మద్దతుదారులు తరచు మాట్లాడుతుంటారు. ఇందిరాగాంధీ హయాంలో అధికరణ 356ను తరచుగా ఉపయోగించడం జరిగిందని కూడా బీజేపీ శ్రేణులు ఫిర్యాదు చేస్తుంటాయి. అయితే బీజేపీయేతర పార్టీల ప్రభుత్వాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల పట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దాదాపుగా శత్రుత్వ భావంతో వ్యవహరించడం పరిపాటి అయింది. బీజేపీ పాలనలో లేని రాష్ట్రాల న్యాయబద్ధ హక్కులను ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పూర్తిగా ఉపేక్షిస్తున్నారు. ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రులను అమర్యాదకర భాషలో పరిహసిస్తున్నారు. ఆ రాష్ట్రాలకు గవర్నర్లుగా నియమితులయిన పెద్ద మనుషులు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాల పాలనకు రాజ్యాంగ విహితంగా పాలించేందుకు చీటికీ మాటికీ అనేక అవరోధాలు కల్పిస్తున్నారు. న్యూఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొనేందుకు ఆ రాష్ట్రాలకు అనుమతి నిరాకరిస్తున్నారు దేశంలోని ప్రతి రాష్ట్రమూ బీజేపీ పాలనలోకివచ్చే దాకా కేంద్రంలోని బీజేపీ పాలకులు విశ్రమించబోరని వివిధ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. భారత ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యం స్థానంలో హిందూ గణతంత్ర రాజ్యం స్థాపన ఆకాంక్షతోనే హిందూ రాజ్య ఆకాంక్షలతోనే వారు ఇలా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారనేది కూడా మరింత స్పష్టమే.

చీట్‌మీల్స్ బ్యాలెన్స్ చేసేందుకు..!

రోజూ ఒకేరకం ఫుడ్ తినడం చాలామందికి ఇష్టముండదు. డైట్ పాటిస్తున్న వాళ్లు కూడా అప్పుడప్పుడు రొటీన్ ఫుడ్ బదులు నచ్చిన తిండి తింటారు. ఒకటి రెండుసార్లు చీట్ మీల్స్ ఓకే. అయితే చీట్ మీల్స్ కి అలవాటు పడితే డైట్ ప్లాన్ కంటిన్యూ చేయడం కష్టంగా అనిపిస్తుంది. ఇలా జరగకుండా ఉండేందుకు న్యూట్రిషనిస్ట్ త్రిషా అగర్వాల్ చెబుతున్న టిప్స్ కొన్ని....

చీట్ మీల్స్ చేసిన తర్వాత తొందరగా ఆకలి వేయదు. అప్పుడు దాదాపు 16 గంటలు ఫాస్టింగ్ ఉండాలి. దాంతోమళ్లీ డైట్ ప్లాన్ ని కంటిన్యూ చేసేయొచ్చు.

చీట్ మీల్స్ తింటే ఇన్సులిన్ లెవల్స్ పెరుగుతాయి. అందుకే మరుసటి రోజు కూరగాయలు, ప్రొటీన్ ఎక్కువ ఉండేవి తినాలి. ఇలాచేస్తే ఇన్సులిన్ లెవల్స్ తగ్గుతాయి.

క్యాలరీలు తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉన్న ఫుడ్ చీట్ మీల్స్ ని బ్యాలెన్స్ చేస్తుంది. ఫైబర్ ఉన్న ఫుడ్ పొట్ట నిండుగా ఉన్న ఫీలింగ్ ఇస్తుంది.

చీట్ మీల్స్ లో ఎక్కువగా స్వీట్లు, ఫాస్ట్ ఫుడ్ చిప్స్ వంటివి ఉంటాయి. వీటిల్లో సోడియం, షుగర్ ఎక్కువ. ఈ రెండూ ఆరోగ్యాన్ని దెబ్బతీసేవే. వీటిని బయటికి పంపించడానికి రెండు లేదా రెండున్నర లీటర్ల నీళ్లు తాగాలి.

డైట్ ప్లాన్ లోని ఫుడ్ కంటే చీట్ మీల్స్ తిన్నప్పుడు ఎక్కువ క్యాలరీలు అందుతాయి.

ఈ అదనపు క్యాలరీలను కరిగించేందుకు వాకింగ్, రన్నింగ్ వంటి ఎక్సర్ సైజ్ లు చేయాలి.

నట్స్ ను వేయించుకుని తినాలా? లేక నానబెట్టుకుని తీసుకోవాలా..?

నట్స్ ముడి రూపంలో తీసుకుంటే పోషకాల నష్టం ఉండదు

కానీ ముడి నట్స్ లో హానికారక బ్యాక్టీరియా

శుభ్రంగా కడుక్కుని తీసుకోవచ్చు

ఓవెన్ లేదా ఫ్రయర్ లో వేయించుకుని తినొచ్చు

పోషకాలకు చిరునామా నట్స్. బాదం, వాల్ నట్, జీడిపప్పు, వేరు శనగ ఇవన్నీ కూడా మంచి ప్రొటీన్ తో కూడినవి. ఆరోగ్యకరమైన కొవ్వులు వీటిల్లో ఉంటాయి. పైగా కార్బోహైడ్రేట్లు తక్కువ. ఫైబర్ కూడా ఉంటుంది. వీటిని మోస్తరుగా తినడం వల్ల బ్లడ్ షుగర్ పై ఎలాంటి ప్రభావం పడదు. నట్స్ లో మెగ్నీషియం, సిలీనియం, ఫాస్ఫరస్, విటమన్ ఈ ఉంటాయి. ముఖ్యంగా నట్స్ లో పాలీ అన్ శాచురేటెడ్, మోనో అన్ శాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. మార్కెట్లో రా నట్స్ తోపాటు, రోస్టెడ్ (వేయించిన) నట్స్ ను కూడా విక్రయిస్తున్నారు. వైద్యులు నానబెట్టి తినాలని సూచిస్తుంటారు. మరి ఎలా తీసుకోవాలి? అన్న సందేహం రావచ్చు.

నట్స్ ను వేయించడం వల్ల వాటి ఫ్లావర్ లో మార్పు వస్తుంది. మంచి వాసన, రుచి తోడవుతుంది. వాటిల్లో తేమ తగ్గిపోయి కరకరలాడతాయి. ముడి నట్స్ తో పోలిస్తే కొంచెం తేలిగ్గా జీర్ణమవుతాయి. అయితే, బరువు తగ్గాలని కోరుకునే వారు నట్స్ ను వేయించుకునే విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. నట్స్ ను వేయించేందుకు కొంత నెయ్యి, నూనె వాడాల్సి వస్తుంది. అది బరువు పెరిగేందుకు కారణమవుతుంది. కనుక బరువు తగ్గాలని అనుకునే వారు నట్స్ ను నానబెట్టి తీసుకోవడం మంచిది. లేదంటే మైక్రోవేవ్ ఓవెన్ లో రోస్ట్ చేసుకుని తీసుకోవచ్చు.

ముడి నట్స్, వేయించిన నట్స్ లో పోషకాల పరంగా పెద్ద మార్పు ఉండదు. యాంటీ ఆక్సిడెంట్లు వేడి కారణంగా కొంత తగ్గుతాయి. ముడి నట్స్ తో పోలిస్తే వేయించిన వాటి షెల్ఫ్ లైఫ్ (నిల్వ ఉండే కాలం) తగ్గుతుంది. రా నట్స్ లో హానికారక సాల్మోనెల్లా, ఈ కొలీ బ్యాక్టీరియాలు ఉంటుంటాయి. ఎందుకంటే సాగు సమయంలో భూమిపై పడుతుంటాయి. దాంతో మట్టిలోని బ్యాక్టీరియాతో కలుషితం అవుతుంటాయి. అలాగే కలుషిత నీటిలో పెరిగిన వాటిల్లోనూ బ్యాక్టీరియా ఉండొచ్చు. ఆల్మండ్స్, వాల్ నట్, పిస్తాలో సాల్మోనెల్లా ఎక్కువగా కనిపిస్తుంది.



నట్స్ ను బాగా వాష్ చేసి, మైక్రోవేవ్ ఓవెన్ లో లేదంటే సన్నని మంటపై ఆయిల్ లేకుండా రోస్ట్ చేసుకుని తినొచ్చు. లేదా ఫ్రయర్ లోనూ వేయించుకోవచ్చు. నట్స్ కు ఉప్పును యాడ్ చేసుకుని తినడం మంచిది కాదు. నీటిలో నానబెట్టి తీసుకోవచ్చు. దీనివల్ల జీర్ణపరమైన సమస్యలు ఎదురుకావు. ముడి నట్స్ నే తీసుకునేట్టు అయితే, వాటిపై బ్యాక్టీరియా పోయేందుకు శుభ్రంగా కడుక్కోవాలి.

దోశ, ఇడ్లీ పిండిలో వంట సోడా వేస్తున్నారా..?

వంట సోడా ఆరోగ్యానికి మంచిదేమీ కాదు

మోతాదు మించి, దీర్ఘకాలం పాటు వినియోగిస్తే ఎన్నో అనర్థాలు

దీనికి బదులు ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించడమే మేలు

బేకింగ్ సోడా, వంట సోడాను పదార్థాలను పులియబెట్టేందుకు ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. కేక్ లు, మఫిన్లు, బ్రెడ్లు, కుకీలు అనే కాదు, దోశ, ఇడ్లీ పిండిని వేగంగా పులిసేలా చేసేందుకు బేకింగ్ సోడా వేస్తుంటారు. నిజమే సోడా అనేది వేగంగా పులిసేలా చేస్తుంది. అన్ని హోటళ్లలోనూ దీన్నే ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. మరి ఈ బేకింగ్, వంట సోడా ఆరోగ్యానికి మంచివేనా..? అధిక మోతాదులో దీర్ఘకాలం పాటు వీటిని వినియోగించడం వల్ల అనర్థాలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

నష్టాలు..

బేకింగ్ సోడాను అధికంగా ఉపయోగిస్తే బీపీ పెరుగుతుంది. ఎందుకంటే ఇందులో, వంట సోడాలోనూ ఉండేది సోడియం బైకార్బోనేట్. ఇది బీపీని పెంచే రసాయనం.

బేకింగ్ సోడాతో రోగ నిరోధక వ్యవస్థ బలహీనపడుతుంది. బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు, అలెర్జిక్ రియాక్షన్ల రిస్క్ ఉంటుంది.

రోజువారీగా ఉపయోగిస్తే మూత్ర పిండాల వైఫల్యం ఎదుర్కోవాల్సి రావచ్చు.

సోడాలో ఎలాంటి పోషకాలు ఉండవు. ఇందులో ఉండే ఫాస్ఫారిక్ యాసిడ్ మన పొట్టలోని యాసిడ్ తో కలుస్తుంది. దీనివల్ల జీర్ణ సామర్థ్యం తగ్గుతుంది. పోషకాలను గ్రహించే సామర్థ్యం దెబ్బతింటుంది. ఆహారం సరిగ్గా జీర్ణం అవ్వకపోతే అది బలహీనతకు దారితీస్తుంది.

బేకింగ్ సోడాతో పాంక్రియాస్ ఇన్సులిన్ ను అధికంగా ఉత్పత్తి చేస్తుంది. దీంతో 15-20 నిమిషాల్లోనే రక్తంలో షుగర్ స్థాయి పెరిగిపోతుంది. దాన్ని ఇన్సులిన్ ఫ్యాట్ గా మారుస్తుంది.

సోడాలోని ఫాస్ఫారిక్ యాసిడ్ ఎముకలకు నష్టం చేస్తుంది. ఎందుకంటే సోడా వినియోగం వల్ల మన శరీరం క్యాల్షియంను గ్రహించే శక్తి బలహీనపడుతుంది. దీంతో ఆస్టియోపోరోసిస్ రిస్క్ ఏర్పడుతుంది.

ప్రత్యామ్నాయాలు

సోడా ఉప్పు వేసి పులియబెట్టడం అనేది మంచి విధానం కానే కాదు. దీనికి బదులు పిండి రుబ్బుకుని సహజంగా ఒక రాత్రంతా పులిసేలా చేసుకోవడం మంచి విధానం.

సాధారణ ఉప్పుతోనూ పిండి కొంత మేర పులుస్తుంది.

కేకుల కోసం అయితే గుడ్లు లేదంటే ఫ్లాక్స్ జెల్ ను ఉపయోగించుకోవచ్చు.

బేకింగ్ ఉత్పత్తుల కోసం అయితే ఈస్ట్ అనే రైజింగ్ ఏజెంట్ ను వాడుకోవాలి.

పవన్ హీరోయిన్‌ని ఇలా ఎప్పుడూ చూడలేదు!

డిజైనర్ చీరలో అబ్బురపరిచిన రాశి ఖన్నా!

'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది. హృతిక్ సరసన బాలీవుడ్ లో, పవన్ కల్యాణ్ సరసన టాలీవుడ్ లో పరిచయమైంది. అటుపై తెలుగులో పలువురు అగ్ర హీరోల సరసన నటించింది ఈ బ్యూటీ. పవన్ కల్యాణ్, మహేష్, బాలకృష్ణ లాంటి టాప్ స్టార్ల సరసన నటించింది. కానీ దురదృష్టవశాత్తూ ఇక్కడ ఆశించిన స్థాయికి ఎదగలేదు. అటుపై బాలీవుడ్ లో వరుస చిత్రాలతో బిజీ అయింది. అక్కడ అగ్ర హీరోల సరసన అమీషా నటించింది. కెరీర్ ఆద్యంతం తనదైన అందం, హొయలుతో ఉర్రూతలూగించిన అమీషా పటేల్ కి ఇటీవల ఏజ్ సమస్యలు ఎక్కువయ్యాయి. వయసు పెరుగుతుంటే పోటీ ప్రపంచంలో అమీషాకు అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లో గేమ్ ఛేంజర్ గా మారేందుకు తనవంతు ప్రయత్నాలను విడిచిపెట్టడం లేదు. పదే పదే బోల్డ్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా అమీషా షేర్ చేసిన ఫోటోషూట్ దీనికి సింబాలిక్ అంటూ నెటిజనులు కామెంట్లు చేస్తున్నారు.ద ఇటీవలే గదర్ 2తో భారీ బ్లాక్ బస్టర్ అందుకున్న అమీషా నిరంతరం తన సోషల్ హ్యాండిల్‌లో బోల్డ్ ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తోంది. ఇవన్నీ తక్షణమే వైరల్ అవుతున్నాయి. తాజాగా బ్లాక్ బికినీలో హొయలు పోయిన ఫోటోలు వైరల్ అయ్యాయి. అమీషా బ్లాక్ బికినీని ధరించి అందాలను స్వేచ్ఛగా ప్రదర్శిస్తోంది. షిమ్మరీ బేస్డ్ మేకప్ లో చాలా స్పెషల్ గా కనిపిస్తోంది. గత ఏడాది గదర్ 2తో బాలీవుడ్‌లోకి కంబ్యాక్ అయిన అమీషాకు ఇప్పటికీ అవకాశాల్లేవ్. అందుకే వెండితెరకు దూరంగా ఉన్నప్పటికీ అమీషా పటేల్ సోషల్ మీడియాలో మాత్రం ఎక్కడా తగ్గడం లేదు. అమీషా పటేల్ కెరీర్ పరంగా సుదీర్ఘ కాలం సవాళ్లను ఎదుర్కొంది. తన 23 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణం లో కేవలం నాలుగు హిట్ లను మాత్రమే సాధించింది. సన్నీ డియోల్ సరసన గదర్ తో అత్యున్నత స్థాయికి చేరుకున్నప్పటికీ, సన్నీ సోదరుడు బాబీ డియోల్‌తో సినిమాలు తన కెరీర్‌ను దెబ్బతీసాయి. హృతిక్ రోషన్ – అమీషా పటేల్ ఇద్దరూ 2000లో విడుద లైన కహో నా ప్యార్ హైతో కెరీర్ ని ప్రారంభించారు. ఈ చిత్రం భారీ విజయాన్ని అందించింది. ఈ చిత్రంతో తక్షణ స్టార్‌డమ్‌ని సాధించారు. ఈ స్టార్‌డమ్ పాపులారిటీ కారణంగానే అమీషాకు గదర్‌లో సకీనా పాత్రలో అవకాశం వచ్చింది. కానీ తర్వాత బాబీ డియోల్ సరసన క్రాంతి –హుమ్రాజ్‌లో రెండు బ్యాక్ టు బ్యాక్ చిత్రాలలో కనిపించింది. అవి రెండూ డిజాస్టర్లు అవ్వడంతో తన కెరీర్ డోలాయమానంలో పడింది. ఇటీవల సహాయ నటిగా కొనసాగుతోంది. మరాఠాలోను నటిస్తోంది.

నిక్కీ తంబోలి గుండెల్లో మంటను అమర్చింది

నయనతార మనసు గెలిచిన సినిమా ఇదే!

లేడీ సూపర్ స్టార్ నయనతార ఇప్పటివరకూ ఎన్నో సినిమాల్లో నటించింది. ఎన్నో వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకుల్ని అలరించింది. యాక్షన్ చిత్రాలు..లేడీ ఓరియేంటెడ్ చిత్రాలు..అవసరం మేర సీత పాత్రలు ఒకటేంటి? వెండి తెరపై నయన్ చేయని సాహసమంటూ లేదనే చెప్పాలి. పాత్రని బట్టి తనను తాను మౌల్డ్ చేసుకుని ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించిన నటి ఆమె. ఎలాంటి పాత్రలోనైనా ఒదిగిపోగల నటి అని ప్రూవ్ చేసుకుంది.మరి నయనతార మెచ్చిన పాత్ర ఏది? ఆమె ఎక్కువగా ఇష్టపడే రోల్ ఏది? ఆ సినిమా ఏంటి? అంటే నయన్ మనసులో సైతం అలాంటి సినిమా..పాత్ర ఒకటి ఉందని తాజాగా లీక్ ఇచ్చింది నయన్. సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన 'బిల్లా' చిత్రాన్ని విష్ణు వర్ధన్ అజిత్ హీరోగా ఆ చిత్రాన్ని రీమేక్ చేసిన సంగతి తెలిసిందే. ఇందులో అజిత్ కి జోడీగా నయనతార నటించింది. నయన్ గ్లామర్ పాత్ర యువతని ఓ ఊపు ఊపేసింది అనడంలో ఎలాంటి సందేహం లేదు. అజిత్ యాక్షన్ కి నయన్ గ్లామర్ తోడవ్వడంతోనే సినిమా అంత పెద్ద విజయం సాధించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో నయనతార ఈ సినిమా తనకు బాగా నచ్చిన చిత్రంగా రివీల్ చేసింది. 'బిల్లా' సినిమా తన కెరీర్ టర్న్ చేసిందని అంది. అంతకుముందు వరకూ గ్రామీణ వాతావరణం ఉన్న పాత్రలు పోషించడం అప్పుడే 'బిల్లా' లో గ్లామర్ పాత్ర రావడంతో తన కెరీర్ మొత్తం మారిపోయిందని తెలిపింది.రోటీన్ పాత్రల నుంచి 'బిల్లా' రోల్ తనని డీవియేట్ చేసిందని...ఎలాంటి పాత్రలు ఎంచుకుంటే ఆడియ న్స్ కి కనెక్ట్ అవుతుందన్నది ఆ సినిమా ఓ మార్గాన్ని వేసిందని చెప్పుకొచ్చింది. గ్లామరస్ గా నటించడం కోసమే ప్రత్యేకంగా ఆసినిమా అంగీకరించినట్లు రివీల్ చేసింది. ఇప్పటివరకూ ఈ విషయాన్ని ఎక్కడా రివీల్ చేయలేదని ...ఆ పాత్ర గురించి బయట మాట్లాడటం కూడా ఇదే తొలిసారి అని నవ్వేసింది.